

16వ పేజీలో...

## ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

**ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి : జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మే 20 ప్రభాతవార్త
ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 21, మే 2026 | 16 పేజీలు







# చిక్కుల్లో అబ్కారీ


- హైకోర్ట్ ఆదేశాలు బుట్టదాఖలు
- బెల్ట్ షాపులు చట్టవిరుద్ధమన్న ధర్మాసనం
- "ఈశ్వరమ్మ" కేసులో కీలక ఆదేశాలు
- అనుమతి పొందిన ప్రాంగణాల్లోనే అమ్మకాలు
- లిక్కర్ సిండికేట్లతో లాలూచీపడరాదని ఎక్సైజ్‌కి సూచన
- ఎసిబి కోణంలోనూ చూడాలని ఆదేశం

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** అధికారిక లైసెన్స్ దుకాణాల్లో తప్ప.., మద్యం అమ్మకాల విస్తరణ(అనాథరైజ్డ్ ఎక్స్‌టెన్షన్ కౌంటర్స్) చట్ట విరుద్ధమని ఉమ్మడి ఎపి హైకోర్టు ఇదివరకే బెల్ట్ షాపుల విచ్చలవిడితనం మీద స్పష్టమైన తీర్పు చెప్పింది. విశాఖపట్టణానికి చెందిన జి.ఈశ్వరమ్మ అనే మహిళ 2014 సంవత్సరంలో ఈ అంశానికి సంబంధించి ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేశారు. అడుగడుగునా నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేకించి లక్ష్మీనగర్, గోపాలపట్నం ప్రాంతాల్లో ఈ అక్రమ మద్యం విక్రయాలు సమాజానికి చేటు కలిగించేలా ఉన్నాయంటూ ఆమె ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ "పిల్" ఫైల్ చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో నాటి గౌరవ ప్రధాన న్యాయమూర్తి కల్యాణ్‌జ్యోతిసేన్‌గుప్త, జస్టిస్ పివి.సంజయ్‌కుమార్ ల ద్విసభ్య ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపింది. పోలీస్‌కమీషనర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు సంయుక్త విచారణ జరపాలని, తక్షణం బెల్ట్‌షాపుల్ని మూసేయాలని "మధ్యంతర ఉత్తర్వులు" ఇవ్వడమే కాకుండా, ఈ అంశానికి సంబంధించి సమగ్ర వివరాలను "సీల్డ్‌కవర్లో" న్యాయస్థానానికి సమర్పించాలని కూడా

2వ పేజీలో...


# పైసలిస్తే.. రెవెన్యూలో.. అడ్డదారిలో పట్టాలు!



- కోర్టు పరిధిలో కేసులు ఉన్న... పట్టించుకోడు తహసిల్దార్..
- పనులు అక్రమమని తెలిసినా.. పైసలు ఇస్తే చట్టాలను పక్కన పెడతాడు
- అక్రమ సంపాదనతో కోట కట్టినా.. కొండలకు ఎర వేస్తుంటాడు.
- ఇల్లందు మండలంలో బదిలీ తహసిల్దార్ బాగోతం ఒక్కటొక్కటిగా బహిర్గతం
- కాస్తదారులతో పని లేకుండా... కోర్టు పరిధిలోని భూములకు పట్టా ఇచ్చాడు.!!
- పట్టా చేసేందుకు రూ లక్షలు కాజేసినట్లు ఆరోపణలు
- దొంగ పట్టా బాగోతంతో కొనుగోలుదారి లబో దిబో
- ఇల్లందు మండలం సుదిమల్ల పంచాయితీ 339 సర్వే నెంబర్లు 5 ఎకరాల 3 గుంటల

ఇల్లందు, ప్రభాతవార్త
కుక్క పిల్ల.. అగ్గిపుల్ల.. సబ్బుబిళ్ళ కవితకు అనర్హంకాదేవి అన్నాడు కవి శ్రీ శ్రీ.. ఇది అదునుగా భావించి ఆదర్శంగా తీసుకున్నాడు ఏమో కానీ చట్టాలు, నిబంధనలు, పైసల ముందు దిగదుడుపే అని భావించి కోట్లకు పడగలెత్తాడు తహసిల్దార్.. ఈ లంచావతారికి పైసలు ముట్ట చెబితే భూములు కోర్టు పరిధిలో ఉన్న.. వివాదంలో ఉన్న పైసలు ఇచ్చే వారి పక్షాన చేరి గుర్తు చప్పుడు కాకుండా నిబంధనలను అరికాళ్ళతో అనగదొక్కుతూ చట్టాలను చుట్టాలుగా మలుచుకుని బెస్ట్ బిల్లు పడేస్తాడంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ శాఖకి మచ్చ తెచ్చేలా నిజాయితీగల రెవెన్యూ అధికారుల కు మచ్చ తెచ్చేలా ఇల్లందు మండలంలోని పలు సమస్యాత్మక భూములను సైతం పైసలకు కక్కుర్తి పడి పట్టాలిచ్చాడని

2వ పేజీలో...





## ఎమ్మెల్యే పర్యటనలో కాంగ్రెస్ నాయకుల

# కుమ్ములాట

- ఫ్లెక్సీ చింపిన గ్రామ శాఖ అధ్యక్షుడు
- అధ్యక్షుడైన ఐదు రోజులకే అబాసపాలు
- పంచాయతీని గెలిపించుకోలేనోడికి అధ్యక్షుడు పదవి అంటూ బహిరంగ ఆరోపణలు చేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు
- రెండుగా చీలిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- కష్టాల కడలిలో మండల కాంగ్రెస్
- ఎమ్మెల్యే జారే జాగ్రత్త పడకపోతే మండలంలో కనుమరుగుకానున్న కాంగ్రెస్



చంద్రుగొండ ప్రభాతవార్త
చంద్రుగొండ మండలంలో అధికార పార్టీ కాంగ్రెస్ ని ఆ పార్టీలో కొత్తగా చేరిన కొందరు నాయకులు అందరిలో అధికార పార్టీని అభాస పాలు చేస్తున్నారు. ఇకపోతే చంద్రుగొండ మండలాన్ని ఒకప్పుడు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. చంద్రుగొండ మండలాన్ని ఆదర్శంగా చూపిన ఆయనకి ప్రస్తుతం



2వ పేజీలో...

# చిక్కుల్లో ఆబ్కారీ

### మొదటి పేజీ తరువాయి..

ఆదేశించారు. ఆ తర్వాత పిటిషనర్‌కి అనుకూలంగా కేసు "డిస్పోజ్" అయింది. ఇంకో తాజా ఉదాహరణ చూద్దాం. శ్రీసత్యనారాయణ కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ వర్సెస్ స్టేటాఫ్ తెలంగాణా కేసులోనూ ప్రజల మధ్యన విచ్చలవిడి లిక్కర్ అమ్మకాలపై తెలంగాణా హైకోర్టు ఎక్సైజ్ వారికి నోటీసులు జారీ చేసింది. మేడ్చర్ మల్కాజ్‌గిరి జిల్లా నగరం వాసులంతా కలిసి ఈ రిట్ దాఖలు చేశారు. అసోసియేషన్ తరఫున పి.కావేరి అనువారు దీనికి నాయకత్వం వహిస్తూ., మహిళలు, చిన్నపిల్లలు, గౌరవ ప్రదమైన కుటుంబాలు తిరుగాడే చోట్ల బహిరంగ లిక్కర్ ఔట్‌లెట్స్ పెట్టి ఇబ్బందులు పెడుతున్నందున వారి లైసెన్స్‌ని రద్దు చేయాలని కూడా ఆ రిట్‌పిటిషన్లో న్యాయ స్థానాన్ని కోరడం జరిగింది. దీనిపై గౌరవ జస్టిస్ బి విజయ సేన్‌రెడ్డి స్పందిస్తూ.., సాధారణ జన బాహుళ్యంలో ఇలాంటి మద్యం అమ్మకాల విస్తరణ (ప్రొలిఫిరేషన్) సమ్మతం కాదంటూ ప్రైవేట్ లిక్కర్ లైసెన్స్‌హోల్డర్ ఎస్.పవన్‌రెడ్డి, సంబంధిత ఆబ్కారీ శాఖకూ కౌంటర్ అఫిడవిట్ దాఖలు కోసం నోటీస్ జారీ చేయడం గమనార్హం. ఇది ఈమధ్యనే జరిగింది. ఇలాటి తీర్పులు., డైరెక్షన్లు చాలా ఉన్నాయి. ఈమధ్యన నమోదైన ఓ కేసులో జస్టిస్ మౌషమీ భట్టాచార్య, జస్టిస్ బిఆర్ మధుసూదనరావుల ద్విసభ్య ధర్మాసనమైతే ఏకంగా తరచూ ఇలా అక్రమ మద్యం విక్రయించే వారిపై (తరచూ కేసుల్లో ఉంటే మాత్రమే) పిడి చట్టాన్ని కూడా పరిశీలించమని ఆదేశించడం విశేషం. కాకపోతే ఈ మహిళ తన భర్తమీద అనవసర పిడి ఏక్ట్ ప్రయోగించారని ఈ కేసు వేయగా.,ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పిన సందర్భంలో ఏదేని సమాజానికి చేటు కలిగించే తీవ్రతలున్న పరిస్థితుల్లో ఆయా వ్యక్తుల నేర చరిత్ర ఆధారంగా పిడి ఏక్ట్ పరిశీలించాలని న్యాయస్థానం సందర్భోచితంగా మాత్రమే చెప్పిందనే విషయాన్ని గమనించాలి.

**ఎసిబి కోణంలోనూ చూడాలి**

అక్రమ మద్యం అమ్మకాల వ్యవహారంలో పోలీస్, ఆబ్కారీ వారి ప్రవర్తనలపై ఎసిబి నిఘా ఉంచుతూ., సిండికేట్ల లావాదేవీలతో పాటు., బెల్ట్‌షాపుల నిర్వహణపై నియంత్రణ కొనసాగించాలని తెలంగాణా హైకోర్ట్ ఓ కేసులో తీర్పు చెప్పింది. ఇది చాలా ఆసక్తికరమైంది. క్రిమినల్ రివిజన్ పిటిషన్ నెంబర్: 24/2024లో బి.ఉమామహేశ్వర్ వర్సెస్ స్టేటాఫ్ తెలంగాణా పై ఆసక్తికర కేసు నడిచింది. పిటిషనర్ ఆదిలాబాద్ అడిషినల్ సూరింటెండ్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) వారు 04.07.2011 నుంచి 30.11.2011 నెలల మధ్యన ఆదిలాబాద్ సబ్ డివిజన్ లోని పలు మద్యం వ్యాపారులనుంచి ప్రతీ నెలా రూ.30వేల లంచం తీసుకున్నారంటూ ఎసిబి కేసు నమోదు చేసింది. ఇందులో ఎవరూ ఫిర్యాదు దారుడు(డిఫాక్టో కంప్లయింట్) లేదు. లిక్కర్ వ్యాపారుల వద్ద ఉండే వారి వ్యక్తిగత లెడ్జర్లలో గుర్తుకోసం వారు వేసుకున్న ఎమౌంట్ ఎంట్రీస్ తనిఖీల ఆధారంగా ఈ క్రిమినల్ కేసు పెట్టారు. ఐతే ట్రయల్లో అనేక ఆసక్తికర మలుపులు తిరిగాయి. సిసి నెంబర్: 70/2015 ద్వారా నిందితుడు ఉమామహేశ్వర్ ని 09.01.2023 విచారించిన తర్వాత, ఈయన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వమే ఓ నిర్ణయం తీసుకుంది. అప్పటికి ఈయన కడప ఎఎస్‌పిగా విధుల్లో ఉన్నారు. విషయమేమంటే..,ఈకేసులో బాధితులెవరి ఫిర్యాదూ లేకపోవడం.,కేవలం ఏదో ప్రైవేటు వ్యక్తుల జమాఖర్చుల ఆధారంగా మాత్రమే అభియోగాలు మోపిన కారణంగా., ప్రాసిక్యూషన్‌ని ఉపసంహరించుకుంటూ., ప్రభుత్వమే జిఓ నెంబర్: 1678/తేది: 25.08. 2023 ద్వారా ఉత్తర్వులిచ్చింది. దీన్ని ఆధారంగా చేసుకుని ట్రయల్ కోర్టులో నిందితుడు ఉమామహేశ్వర్ పబ్లిక్‌ప్రాసిక్యుటర్ ద్వారా సిఆర్ ఎల్ ఎంపి నెంబర్: 1405/2023 ద్వారా సిసి నెంబర్: 70/2015 లో 18.12.2023 తేదీన కరీంనగర్ ఎసిబి కోర్టులో దాఖలు చేయడం, దీన్ని కోర్టు కొట్టివేయడం జరి గిన నేపధ్యంలో ఈ క్రిమినల్ రివిజన్ తెలం గాణా హైకోర్టులో వేయగా., ఇక్కడ నిందితుడి పిటిషన్ "ఎలో" అయింది. ప్రాసిక్యూ షన్ ఉప సంహరించు కుంటూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుని కోర్టు ఆమోదిస్తూ బాధితుణ్ణి డిస్చార్జ్ చేశారు. ఐతే ఈ సందర్భంగా న్యాయస్థానం అనేక సూచ నలు చేసింది. మద్యం వ్యాపారులతో కీలక ప్రభుత్వ శాఖలు కుమ్మక్కయి ఆబ్కారీ చట్ట నిబంధనలను కాలరాస్తే మాత్రం ఖచ్చితమైన ఆధారాలతో బాధ్యులను నియంత్రించాలని చెప్పడం చాలా ముఖ్యమైన అంశం.



# ఎమ్మెల్యే పర్యటనలో కాంగ్రెస్ నాయకుల కుమ్ములాట


### మొదటి పేజీ తరువాయి..

అదే మండలంలో పలుమార్లు పార్టీలు మారి కొత్తగా అధికార పార్టీలోనికి. వచ్చిన కొందరు నాయకుల వలన ఎమ్మెల్యే. తలనొప్పిగా మారినారు అది నిజమే అనడానికి ఉదాహరణ బుధవారం చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటనలో భాగంగా మండల అధ్యక్షుడు, గ్రామ శాఖ అధ్యక్షుడికి తన వర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తన వర్గంతో ఎమ్మెల్యే పర్యటన ముగించుకొని వెళ్లివిషయం తెలుసుకున్న గ్రామ శాఖ అధ్యక్షుడు ఆగమేఘాలపై పార్టీ కార్యాలయం చేరుకున్నారు ఈనెల 15వ తారీఖున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు కి ఆ పార్టీ నాయకులు సన్మాన కార్యక్రమానికి అధ్యక్షుడు ఫోటోతో పాటు ఎమ్మెల్యే ఫోటో తో భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసినారు ఆ ఫ్లెక్సీ మరుసటి రోజునుండే తొలగించాలని ఆ పార్టీలోనే కొందరు నాయకులు తెలపడంతో ఫ్లెక్సీ ని ఓ వ్యక్తి తొలగించి తీసుకెళ్తుండగా మరో వర్గానికి చెందిన ఓ సీనియర్ నాయకులు మరియు అధ్యక్షుడు తో పాటు వారి అనుచరులతో అక్కడికి చేరుకొని ఫ్లెక్సీ ని తొలగించిన వ్యక్తిని బెదిరించి ఎవడురా నిన్ను ఫ్లెక్సీ ని తీయ మన్నది. అంటూ ఆ వ్యక్తిని నిలదీసి .....ఎవడు అడ్డొస్తాడో చూస్తా ఫ్లెక్సీ పెట్టి తీరాల్సిందే.... అన్న మాటలకి అక్కడే ఉన్న గ్రామ శాఖ అధ్యక్షుడు రగిలిపోయి పెట్టు రానిన్నగాక మొన్న పార్టీలోనికి వచ్చినావు ఫస్ట్ నుండి పార్టీ కోసం కష్ట పడ్డది మేము దమ్ముంటే చూద్దాం..... అంటూ అక్కడే ఉన్న ఫ్లెక్సీ ని సింపి వేయడంతో ఇరువర్గాలు మధ్య తోపులాట జరిగి కుమ్ములాట కు దారి తీసినట్లు సమాచారం అప్పటికే అక్కడకి ఆ పార్టీ సీనియర్ నాయకులు కొందరు అక్కడికి చేరుకొని ఇరు వర్గాల వారికి సర్ది చెప్పే క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బహిరంగంగానే నీకు ఎవరు రా పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చింది కనీసం గ్రామపంచాయతీ ని కూడా గెలిపించుకోలేని నీకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదవి ఇచ్చి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత కష్టాల లోనికి నెట్టారంటూ ఆరోపిస్తూ ఇరువర్గాలు వారి బూతు పురాణంతో మాట్లాడుకున్న మాటలు అక్కడున్న అందరూ అవాక్కైనారు మండల అధ్యక్షుడుపై గ్రామ శాఖ అధ్యక్షుడు చేసిన ఆరోపణలతో అధ్యక్షుడు పదవి బాధ్యతలు చేపట్టి ఐదు రోజుల వ్యవధిలోనే అధ్యక్షుడు. అభాస పాలు అయి అధ్యక్షుడు. రాబోయే రోజుల్లో మండలంలో పార్టీని ఎలా బలోపేతం చేస్తాడని అధికార పార్టీలో నాయకులు తో పాటు మరియు కార్యకర్తలకు చులకనగా మారిన అధ్యక్షుడు పదవిపై ఎమ్మెల్యే ...అలానే రాష్ట్ర నాయకులు మరొక మారు సమాలోచన చెయ్యకపోతే మండలంలో అధికార పార్టీ కాంగ్రెస్ పతనం మొదలవుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొందరు చర్చించుకోవడం మండలంలో చర్చనీయంగా మారింది ఇది ఇలా ఉండగా త్వరలో రానున్న నామినేటెడ్ పదవులను పార్టీ కోసం కష్టపడే వారికి అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉం టూ సేవ చేసే నిజమైన నాయకులకే ఇవ్వాల తప్ప మంత్రి మనిషన నో.. లేక ఎమ్మెల్యే అనుచరులకో ..... కాకుండా నిజమైన నాయకుడికి ఇవ్వాలే తప్ప పదవులు తీసుకుని ఇంటికే పరిమితం అవు తున్న నాయకులకు ఇవ్వొద్దంటూ మండలంలో చోటా నాయకులు పలువురు ఆరోపిస్తున్నారు

# పైసలిస్తే... రెవెన్యూలో అడ్డదారిలో పట్టాలు..!!

తేటతెల్లమవుతుంది. బదిలీ అధికారి చేసిన బాగోతాలు అన్నీ ఇన్ని కావలి తెలుస్తోంది. ఇందుకు ఉదాహరణే..ఇల్లందు మండల రెవెన్యూ శాఖలో జరుగుతున్న అక్రమాలపై ఒక్కో విషయం బయటకు వస్తుండటంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కోర్టు పరిధిలో వివాదాలు కొనసాగుతున్న భూములకే పట్టాలు మంజూరు చేయడం, అసలు కాస్తదారులను పక్కన పెట్టి ఇతరులకు హక్కులు కల్పించడం, ఇందుకోసం లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తడం ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా బదిలీ అయిన తహసిల్దార్ హయాంలో జరిగిన వ్యవహారాలు వెలుగులోకి రావడంతో రెవెన్యూ శాఖ ప్రతిష్ట మసకబారుతోంది.కోర్టు కేసులు ఉన్నా... పట్టించుకోని అధికారులుసాధారణంగా కోర్టు పరిధిలో ఉన్న భూములపై ఎలాంటి పట్టాలు, మ్యూటేషన్లు, హక్కుల మార్పులు చేయరాదు. కానీ ఇల్లందు మండలంలో మాత్రం చట్టాలను పక్కన పెట్టి వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత భూములపై కోర్టులో కేసులు కొనసాగుతున్నాయని తెలిసినా రెవెన్యూ అధికారులు కళ్ళు మూసుకుని పట్టాలు జారీ చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైసలిస్తే చాలు... చట్టాలు





పక్కరెవెన్యూ శాఖలో కొందరు అధికారులు "పైసలిస్తే ఏ పని అయినా చేస్తారు" అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమమని తెలిసినా డబ్బుల కోసం నిబంధనలను పక్కన పెట్టి భూముల వ్యవహారాలను సెటిల్ చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికార దుర్వినియోగంతో అక్రమ సంపాదన కూడబెట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుదిమల్లలో 339 సర్వే నెంబర్లపై అనుమానాలుఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని 339 సర్వే నెంబర్లలో సుమారు 5 ఎకరాల 3 గుంటల భూమికి సంబంధించిన పట్టా వ్యవహారం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. అసలు కాస్తదారులతో ఎలాంటి సంబంధం లేకుండా ఇతరుల పేర్లపై పట్టాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ ప్రక్రియలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.లక్షలు తీసుకుని దొంగ పట్టా..?పట్టా మంజూరు కోసం మధ్యవర్తుల ద్వారా లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అసలు హక్కుదారులకు సమాచారం ఇవ్వకుండా, రికార్డుల్లో మార్పులు చేసి అక్రమంగా పట్టా ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అసలు కొనుగోలుదారులు, రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి ఎక్కువ పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్, మహిళా స్వయం సహాయక సంఘాలు, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (ఎన్ఎఫ్‌బిఎస్), చేయూత పథకం తదితర అంశాలపై బుధవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సీఈవో దివ్య అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఉపాధి హామీ పనులు వేగవంతం కావడానికి సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్త జాబ్ కార్డులు మంజూరు చేసి, ఉపాధి హామీ కూలీలు పూర్తి స్థాయిలో పని దినాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం, చేయూత పథకాల లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూడీఐడీ (యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ) కార్డులను అందరికీ అందేలా ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలు ఉదయం 5 గంటలకు పనిస్థలాలకు చేరుకొని విధులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు కార్మికుల హాజరు శాతం పెంచి కనీసం 40 రోజుల పాటు పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపోనెంట్ క్రింద బుక్ చేయగల నిధులపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. జల్ సంచయ్ జన్ భగీరథి పురస్కారాలను జిల్లా సాధించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్‌నెస్ అథెంటికేషన్‌ను పారదర్శకంగా నిర్వహించి నగదు పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న లైవ్ అథెంటికేషన్ ప్రక్రియ

*తల్లాడ, మే 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ఫించన్ పొందుతున్న లబ్దిదారుల అథెంటికేషన్ ఫొటోలను పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ప్రభుత్వం ఈ నెల 15 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించగా మరో వారం రోజుల పాటు కొనసాగనుండటంతో త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ గుర్రం కార్యదర్శిని ఆదేశించారు. ఉదయం, సాయంత్రం ఎక్కువ మంది హాజరయ్యేలా చూసుకోవాలని, మధ్యాహ్నం ఎండ సమయంలో వద్దని కోరారు.



## పంట మార్పిడితో ప్రయోజనాలు అనేకం రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

**వానాకాలం పంటల సాగులో మెలకువలు పాటించాలి**

**కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పి.పావని,కామేపల్లి ఏవో బి. తారా దేవి**

*కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:*

పంట మార్పిడి పాటించడం వలన రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పి.పావని, మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి అన్నారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి రైతు వేదికలో బుధవారం నిర్వహించిన రైతు ముంగిటిలో శాస్త్రవేత్త లు కార్యక్రమంలో వారు పాల్గొని రైతులకుపంటల సాగు, మెలకువలు, ఆధునిక పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, వానాకా లం పంటల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.రైతులకు పలు అంశాలపై సలహాలు, సూచనలు చేశారు.తక్కువ యూరియా వాడకం ,అధిక రసాయనాలు వాడకం వలన కలిగే అనర్థాలను వివరించా రు.వానాకాలంలో సాగు చేయవలసిన వరి రకాలు,తాగునీటిని ఆదా చేయడం,సేంద్రీయ వ్య వసాయం వంటి అంశాలను వివరించారు.పంట వ్యర్థాలను కాల్చకూడదని,వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలని కోరారు.హెచ్ టి పత్తిని వాడరాదని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి క్ల స్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి.భాస్కర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెక్రటరీ దొడ్డ ముత్తయ్య, రైతులు అంబడిపూడి వెంకటయ్య,చల్లగుండ్ల వెంకటేశ్వర్లు,అంబడిపూడి పకీరయ్య, పసుమర్తి సత్యనారాయణ,సామినేని శ్రీనివాసరావు,బొగ్గారపు అశోక్,ధర్మ సోత్ భా స్కర్,బాదావత్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.





## లోతువాగులో అగ్ని ప్రమాదం పూరిల్లు దగ్ధం...

**సుమారు 5 లక్షలకు పైగా నష్టం**

*లక్ష్మీదేవిపల్లి, మే 20 ప్రభాతవార్త:*

మండలములోని లోతు వాగు గ్రామపంచాయతీ మాదిగ ప్రోలు గ్రామంలో స్థానిక రైతు తన పొలంలో నిప్పు పెట్టగా నిప్పు రవ్వలు ఎగిరి వచ్చి అశోక్ నగర్ గ్రామపంచాయతీ వర్కర్ గా పని చేస్తున్న పాయం సతీష్ ఇంటిపై వచ్చి పడటంతో ఇల్లు మొత్తం కాలిపోయింది. సుమారు 5 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది, 100 బస్తాల ధాన్యం, మూడు వ్యవసాయం మోటర్లు, ఒక గ్లామర్ బైకు, ఇంట్లోని వస్త్రాలు సామాన్లు మొత్తం అగ్నికి ఆహుతి అయిపోయాయి. విషయం తెలుసుకున్న లోతువాగు సర్పంచ్ ఉప సర్పంచ్ వెంటనే అక్కడికి చేరుకొని చుట్టుపక్కల నివాసాలకు మంటలు అంటుకోకుండా పంచాయితీ ట్యాంకర్ తో నీటిని కొట్టి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై సర్పంచ్ ఈసం కళ్యాణి లక్షీ మ్రదేవి పల్లి ఎమ్మార్వో, ఎస్ఐ గారికి సమాచారం అందించి బాధితులకు ప్రభుత్వ నుంచి సహాయం అందే విధంగా చూడాలని కోరారు.



## ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

*కూసుమంచి, మే 20 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను అభిమానులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో జనాలకు, ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో తమ అభిమాన హీరో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకుని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తాము అభిమానించే నటుడు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని భగవంతున్ని కోరినట్లు అభిమానులు తెలిపారు. తమ అభిమాన నటుడు రానున్న కాలంలో ఎన్నో సమాజానికి ఉపయోగపడే సందేశం ఇచ్చే సినిమాలు తీయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఐతగాని నవీన్, అడపా శివ(కరాటే శివ), తహీద్ హుస్సేన్, సతీష్, ఉదయ్, సాయి, నాగరాజు, రామకృష్ణ, వినయ్, ఫ్యాన్స్ పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితుని అరెస్ట్

**వ్యక్తిగత సంబంధాల నేపథ్యంలోనే వివాహిత హత్య**

**వివరాలు వెల్లడించిన ఏసిపి సారంగపాణి**

*మధిర మే 20 ప్రభాతవార్త*

ఈనెల 16న మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ లో హత్యకు గురైన వివాహిత గోపిశెట్టి కల్పన (28) కేసు లో నిందితుడిని బుధవారం అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు వైరా ఏసిపి సాధుల సారంగపాణి తెలిపారు. ఈమేరకు మధిర రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ డి.మధు, ఎస్ఐ లక్షి మ్రి భార్గవి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడిని చూపుతూ కేసు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్టీఆర్ జిల్లా మేడూరు గ్రామానికి చెందిన గోపిశెట్టి కల్పన 28 వివాహితురాలు. భార్య భర్తల మధ్య తలెత్తిన విభేదాలు కారణంగా ఈమె తన భర్తకు దూరంగా పుట్టింటి వద్ద నివసిస్తుంది. జీవన భృతి కోసం మధిరలోని ఒక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తోంది. కొంతకాలం క్రితం ఈమెకు గంపలగూడెం మండలం కనుమూరు గ్రామానికి చెందిన కారు డ్రైవర్ యార్లగడ్డ అంకుషా రావు!!చెన్నారావు వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇది వీరిద్దరి మధ్య సానిహిత్యాన్ని బలోపేతం చేసే దిశగా మారింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఏర్పడిన వ్యక్తిగత సంబంధపు వివాదం నేపథ్యంలో ఈనెల 16న రోజువారి లాగే మధిరకు వెళ్లేందుకు సిద్ధమైన మృతురాలు కల్పనను నీతో మాట్లాడేది ఉంది అని తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని మధిర మండల పరిధిలోని కృష్ణాపురం శివారులోని నక్షత్ర వెంచర్ వద్దకు తీసుకువెళ్లాడు. ఈ క్రమంలో వీరు ఇరువురి మధ్య కొనసాగుతున్న సంబంధాన్ని నిందితుడు చెన్నారావు భార్యకు చెబుతానని మృతురాలు కల్పన పేర్కొనడంతో ఆగ్రహంతో క్షణికావేశానికి గురైన చెన్నారావు కల్పన మెడకు ఉన్న చున్నీని బలంగా లాగి హత్య చేసి అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. సంఘటన జరిగిన రోజు తమ సోదరి కల్పన పనిచేసే ఫైనాన్స్ కంపెనీ వద్దకు రాలేదని తెలుసుకున్న మృతురాలి సోదరుడు గోపిశెట్టి సాయిరాంఆచూకీ కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో నిందితుడు చెన్నారావు నీ సోదరి తన వద్దనే ఉన్నదని మెసేజ్ చేశాడని, ఆ తర్వాత అతని ఫోను తన సోదరి కల్పన ఫోను స్విచ్ ఆఫ్ అయి ఉండడంతో ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎసిపి వెల్లడించారు. కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలో వెంచర్ లో వివాహిత హత్యకు గురైన సంఘటన వెలుగు చూసిందని ఆయన తెలిపారు. ఈ హత్య కేసు ను ఏసిపిగా తన పర్యవేక్షణలో మధిర రూరల్ సీఐ డి. మధు నేతృత్వంలో రూరల్ ఎస్సై లక్షీ మ్రి భార్గవి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని బుధవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఏసిపి తెలిపారు. కేసును చేదించడంలో కృషి చేసిన సీఐలను ఎసిపి అభినందించారు. నిందితుడు చెన్నారావును అరెస్ట్ చేసి కోర్టు ఎదుట హాజరు పరిచినట్లు ఎసిపి తెలిపారుప్రజలకు పోలీసుల సూచనలు వ్యక్తిగత సంబంధాల పేరుతో మోసపోయే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.పరిచయాలు, వ్యక్తిగత సంబంధాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎసిపి సారంగ పనులు సూచించారు.బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద ప్రవర్తన గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఏకాంత ప్రాంతాలకు వెళ్లడం, వ్యక్తిగత విషయాలపై వివాదాలు తీవ్రరూపం దాల్చే పరిస్థితులను నివారించాలన్నారు.మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలు తలెత్తినప్పుడు చట్టపరమైన సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు.






## పాస్‌బుక్ ఇప్పిస్తానని రూ.10 లక్షలు వసూలు:

**బీజేపీ నేతపై చీటింగ్ కేసు నమోదు**

**అట్రాసిటీ కేసు పెడతానని బెదిరింపు:**

**బాధితుడి ఫిర్యాదుతో చర్యలు**

*తిరుమలాయపాలెం, మే 20 (ప్రభాత వార్త)*

భూమి పాస్‌బుక్ ఇప్పిస్తానని నమ్మించి రూ.10 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిపై తిరుమలాయపాలెం పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. నిందితుడు తాను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శినని చెప్పుకుంటూ బాధితుడిని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం నగరానికి చెందిన మేడి మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకరవాయి గ్రామానికి చెందిన నల్లగట్టు ప్రవీణ్ కుమార్‌పై కేసు నమోదైంది. నిందితుడు ప్రవీణ్ కుమార్ తాను బీజేపీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శినని, ప్రభుత్వ అధికారులతో సత్సంబంధాలు ఉన్నాయని మనోహర్‌ను నమ్మించాడు. ఖమ్మం నగర పరిధిలోని మనోహర్‌కు చెందిన ఆరు ఎకరాల పొలానికి పాస్‌బుక్ ఇప్పిస్తానని చెప్పి 2022 నుంచి విడతల వారీగా రూ.10 లక్షలు వసూలు చేశాడు. అయితే పాస్‌బుక్ ఇప్పించకుండా కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేశాడు. మోసపోయానని గ్రహించిన బాధితుడు డబ్బు తిరిగి ఇవ్వాలని అడగ్గా, ప్రవీణ్ కుమార్ బెదిరింపులకు దిగాడు. తనపైనే అట్రాసిటీ కేసు పెట్టిస్తానని బెదిరిస్తూ డబ్బు ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని మనోహర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నల్లగట్టు ప్రవీణ్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని వెల్లడించారు.



## అచ్యుతాపురంలో జన జాతీయ గరిమ ఉత్సవ్

**- దుమ్ముగూడెం పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





జన జాతీయ గరిమ ఉత్సవ్ కార్యక్రమం లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలా ద్వారా గిరిజనులకు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి తెలిపారు బుధవారం అచ్చుతాపురం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కోసం రవి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ప్రారంభించారు ఈ వైద్య శిబిరంలో చిరు వ్యాధులు వున్న 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ప్రజలకి పరిసరాల పరిశుభ్రత గురించి వడదెబ్బ తీసుకోవలసిన జాగ్రత్తలు గర్భిణీ స్త్రీ లు చిన్న పిల్లల వాక్సినేషన్ గర్భశయ క్యాన్సర్ వాక్సిన్ ప్రాముఖ్యత గురించి వైద్యాధికారి వివరించారు గ్రామ ప్రజలు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేపించుకోవాలని ఈ అవకాశాన్ని మీ పంచాయతీ ల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్స్ ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ రవి వైద్య సిబ్బంది గంగాధర్ గౌడ్ కవిత ఆశాలు పాల్గొన్నారు.

## అడివిరామవరంకు మంచినీరు పునరుద్ధరణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

మండల పరిధిలోని మారుమూల గ్రామమైన అడవిరామవరం కు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాను అధికారులు బుధవారం పునరుద్ధరించారు గత మూడు రోజులుగా గ్రామంలోని పైప్ లీకేజీ కారణంగా మంచినీటి సరఫరా నిలిచిపోయింది దీంతో స్పందించిన మిషన్ భగీరథ ఏఈ ఉపేందర్ పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను గ్రామపంచాయతీ సహకారంతో చేపట్టారు లీకేజీని అరికట్టి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## యువత మంచి అలవాట్లను అలవర్చుకోవాలి

**- డిఎస్పీ అరుణ్ కుమార్**

చర్ల,మే 20, ( ప్రభాతవార్త ):

యువత చెడు అలవాట్లను మానుకొని ఉద్యోగ ఉపాది రంగాలవైపు అడుగులు వెయ్యాలని డిఎస్పీ అరుణ్ కుమార్ అన్నారు. భద్రాచలం నూతన డిఎస్పీగా భాద్యతలు స్వీకరించిన ఆయన్ని యాత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోరా పెద్దిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా యువత అన్నిరంగాల్లో ముందు ఉండాలని ఏజన్సీ ప్రాంత యువతలో మంచి క్రీడా నైపుణ్యం దాగి ఉందని అన్నారు. పొలీస్ శాఖ ద్వారా యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు విశేష కృషిచేస్తామని అన్నారు.



## ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా టీం తారక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:

భద్రాచలంలో చర్ల రోడ్డులోని కిరణ్ ప్లెక్స్ ప్రింటింగ్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన వేడుకలు టీం తారక్ భద్రాచలం అధ్యక్ష కార్యదర్శులు గరిమెళ్ళ సాయి కిరణ్, బాచినేని మణిదీప్ ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ నిర్వహించి, నిరుపేద 20 కుటుంబాలకు రూ.20 వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా కార్యదర్శి ఎస్.కె అజీమ్, టీం తారక్ గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి రాముడు ఆశీస్సులు ఆ తారక రాముడికి ఎల్లప్పుడూ ఉంటాయని ఎన్టీఆర్ అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మా అభిమాన నాయకుడు ఎన్టీఆర్ తప్పకుండా సీఎం అవుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచినేని అనిల్, రజాక్, అడ్వకేట్ మోహన్ కృష్ణ , తీగల అరవింద్, హీరో షోరూం దుర్గ , ముక్కరభోయిన సత్య సాయి శ్రీనివాస్, రెడ్డిపాలెం కిరణ్, సిహెచ్ రాంబాబు టీం తారక్ అభిమానులు పాల్గొన్నారు.




## రాజకీయ పార్టీలు బీఎల్‌ఏలను త్వరితగతిన నియమించాలి

**- భద్రాచలం నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట**

భద్రాచలం, ప్రభాతవార్త:

భద్రాచలం నియోజకవర్గంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(సర్) ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు రాజకీయ ప్రజాప్రతినిధులు బిఎల్ఏలను త్వరితగతిన అపాయింట్ చేసి సంబంధిత బి ఎల్ వో లకు ఓటర్ సవరణ జాబిత ప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి మృణాల్ శ్రేష్ట అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో భద్రాచలం నియోజకవర్గంలోన 179 పోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ, మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఈ నెల 15 నుంచి 22 వరకు ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే ప్రారంభమైందని, 24 నుంచి బీఎల్‌వోలు, బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి పారాలను పంపిణీ చేయడానికి వెళుతున్నందున సంబంధిత రాజకీయ ప్రజా ప్రతినిధులు మీ తరపున ప్రత్యేకంగా బిఎల్ఏ ను అపాయింట్ చేసి సర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు బి ఎల్ వో లకు సహకరించే విధంగా చూడాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు, బిఎల్‌వో, బి ఎల్ ఎ ల పేరు, మొబైల్ నెంబర్, పోలీస్ స్టేషన్ వివరాలు తెలిసేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని, బి ఎల్ ఓ, బిఎల్ఎలు ఇద్దరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రముఖుల పేర్లు కూడా ఓటర్ జాబితాలో నమోదు చేయాలన్నారు. ఫారం6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని ఆయన అన్నారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను తయారు చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ జూన్ 24 నుండి జూలై 25 వరకు చేపట్టి బిఎల్వోలు ఇంటింటికి సర్వే నిర్వహించి ఎన్మరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం తహసీల్దారు అశోక్ కుమార్, ఎలక్షన్ డిటి వినయశీల పాల్గొన్నారు.




## ఈనెల 21న భద్రాద్రి దేవస్థానంలో విశేష క్రతువులు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంనందు పునర్వసు నక్షత్రం సందర్భంగా ఈనెల 21వ తేదీ ఉదయం 8 గంటలకు గిరిప్రదక్షి ణ కార్యక్రమము మరియు సాయంత్రం 6 గంటల నుంచి శ్రీస్వామి వారి తిరువీధి సేవ అత్యంత వైభవముగా నిర్వహించడం జరుగుతుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున, ఇట్టి సేవలకు గాను భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి, తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీస్వామి వారి కృపా కటాక్షములకు పాత్రులు కావలసినదిగా కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది

**- బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్**

భద్రాచలం, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను



తుంగలో తొక్కిందని, అందుకే మళ్లీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్ అన్నారు. భద్రాచలంలో బుధవారం భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డిజిటల్ సభ్యత్వం పూర్తయిన తరువాత బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు వేయడం జరుగుతుందని, ఆ కమిటీలకు అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికలు, సాధారణ ఎన్నికల్లో విజయం దిశగా అడుగులు వేసేందుకు దోహదపడాలన్నారు. అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ వరదల సమయంలో 2022లో కేసీఆర్ ప్రజలను ఎలా ఆదుకున్నారే ఈ ప్రాంతవాసులందరికి తెలుసన్నారు. కరకట్ట విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.30 కోట్ల నిధులే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలే తప్ప ప్రజలకు చేసిందన్నారు. ప్రజలందరూ కేసీఆర్ రావాలి, రేవంత్ పోవాలి అనే దృడ సంకల్పంతో ఉన్నారని, దాని కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులందరూ సమన్వయంతో పని చేసి కార్యకర్తలతో సమన్వయం చేసుకొని కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేద్దామన్నారు. అనంతరం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే పాపానపోలేదని, అన్ని వర్గాల కంటే రైతులే కేసీఆర్ రావాలని ముఖ్యంగా కోరుకుంటున్నారని దీని కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం అందరం సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రావులపల్లిరాంప్రసాద్, మానె రామకృష్ణ, గొడపర్తి నర్సింహమూర్తితో పాటు అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 20 లీటర్ల నాటుసారాయి పట్టివేత

భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో బుధవారం ఖమ్మం ఎన్‌ఫోర్సుమెంటు సీఐ సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా 20 లీటర్ల నాటు సారాతో పట్టుకున్నారు. అలాగే పట్టుబడిన నలుగురుపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం భద్రాచలం ఎక్సైజు పోలీసులకు అప్పగించారు.

## రోగులతో ప్రేమ పూర్వకంగా ఉండాలి.

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ.**

**కల్లూరు డివిజన్ ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రదీప్ బాబు.**

ఏన్కూరు,మే 20, ప్రభాత వార్త :

సిబ్బంది రోగులతో ప్రేమ పూర్వకంగా ఉండాలని కల్లూరు డివిజన్ ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రదీప్ బా బు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ ప్రదీప్ బాబు ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బంది వివరాలను..వైద్యుల హాజరు..కాన్పుల గది..హాస్పటల్లో ని బెడ్లను ఆయన పరిశీలించారు.గర్భిణీ మహిళలకు సరియైన వైద్య సేవలు అందుతున్నాయా..అని వైద్యాధి కా రిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో గర్భిణీ మహిళల ప్రసవాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలను ఆయన పరిశీలించారు.ప్రభుత్వ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డుల ను పరిశీలించి..పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.వైద్య సిబ్బంది సమయపాలన పా టించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వ వివరాలు..రోగులకు అందుతున్న రక్త పరీక్షల వివరాలు..ప్రసవాల సంఖ్య.. హైరి స్క్ గర్భిణీల వివరాలు వారికి అందుతున్న సేవలు అమలు తీరుపై ఆయన సమీక్షి ంచి లక్ష ్య సాధనలో సిబ్బంది ని రక్ష ్యం వహించద్దని ఆయన ఆదేశించారు.ఆస్పత్రిలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని ఆయన అన్నారు.ఆసు పత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని..వారు వేచి ఉండే ప్రాంతంలో కూర్చొనే ఏర్పాట్లు..త్రాగునీరు అన్ని సౌకర్యాలు కల్పించాలని..ఆసుపత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.వైద్యు లు సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవ భావంతో పనిచేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే హెచ్.పి.వి వ్యాక్సిన్ గురించి అడిగి తెలుసుకున్నారు.సబ్ సెంటర్ల పరిధిలో ఏ.ఎన్.సీ.రిజి స్ట్రేషన్..సీజనల్ వ్యాధులు పట్ల తీసుకుంటున్న జాగ్ర త్తలు..డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా మండల పరిధిలోని తూతక్కలింగన్న పేట గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం ఆయన సందర్శించి..వ్యా ధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి తగు సూచనలు..సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నంద్యాల బాలకృష్ణ,సూపర్వైజర్స్,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వై ద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


## మెడికల్ షాపుల బంద్ విజయవంతం...

**ఈ ఫార్మసీ విధానాన్ని నిషేదించాలని**

**నినదించిన యూనియన్ నాయకులు ..**

*కొణిజర్ల మే 20 ప్రభాత వార్త :*

ఈ ఫార్మసీ విధానానికి వ్యతిరేకంగా కెమిస్ట్రీస్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ షాపులు బంద్ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ ఫార్మసీ అక్రమ కార్యకలాపాలను నిషేధించాలని జీఎస్ఆర్ 817 (ఈ) 2018 నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.కార్యక్రమంలో వైరా నియోజకవర్గం మెడికల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.




## చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి**

**- మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి..**

**- దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి**

**- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, మే20, ప్రభాతవార్త :




చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ ఉపాధి హామీ పనులు, చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష నిర్వహిస్తూ.. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రోజువారీ కార్మికులసమీకరణ పెంచి, పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు.మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు కార్మికుల్లో కనీసం 25 శాతం మందిని వచ్చే 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు ప్రారంభించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, వీఓ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలని, నగదు రూపంలో పెన్షన్ పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఏపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లో మందుల విక్రయాలు నిషేధించాలి

**కెమిస్ట్‌లు ప్రజారోగ్యం కోసం పాటుపడాలి**

**మెడికల్ షాప్ అసోసియేషన్ సభ్యులు**

కారేపల్లి మే20 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో ఆన్ లైన్ ద్వారా మందుల విక్రయాలు విపరీతంగా పెరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం నిషేధించాలని సింగరేణి మండల కెమిస్ట్రండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నేతలు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో అఖిలభారత కెమిస్ట్ అండ్ డ్రగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమే 20న బుధవారంనిర్వహించ తలపెట్టిన పిలుపులో భాగంగా సింగరేణి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులందరితో కలిసి కారేపల్లిలోని సినిమా హాల్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఆన్ లైన్ లో మందుల విక్రయాలను నిషేధించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి రంగనాథ్, అసోసియేషన్ నాయకులు అనంతారపు వెంకటాచారి, గండమాల వెంకటేశ్వర్లు, బుడిగె శ్రీనివాసరావు,బాలిన వెంకటరెడ్డి, పోతురాజు రమేష్,ఎండి ఇస్మాయిల్ లు మాట్లాడుతూ దేశంలో కరోనా అనంతరం ఎలాంటి అనుమతులు లేకుండా ఆన్ లైన్లో మనుషుల ఆరోగ్యం పై దుష్ప్రభావం చూపే మందుల అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస అయ్యే డ్రగ్స్ తోపాటు మత్తు కలిగించే ఔషధ విక్రయాలను ఆన్లైన్లో అమ్మకాలను నిలిపివేయాలన్నారు.ప్రజా ఉపయోగ కోసం పనిచేసే అన్ని రకాల ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ తో రిజిస్టర్డ్ మెడికల్ షాపులలోనే విక్రయించే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపి సహకరించాలన్నారు. ఈ మెడికల్ షాపుల బందు కార్యక్రమానికి సహకరించిన అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి నాగేశ్వరరావు, సామినేని బ్రహ్మం,సూర్యదేవర వెంకటేశ్వరరావు,పోలగాని శ్రీనివాసరావు ,ఆమంచి బుచ్చి బాబు,వినోద్,తాతా కోటేశ్వరరావు,భూక్య పృద్వి కుమార్,అజ్మీర నరేష్, జాటోత్ అశోక్,చిలక సత్యం, కొల్లి శివాజీ,అజ్మీర భగత్ సింగ్,స్వప్న,సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు నియంత్రణ చేయాలి

**కామేపల్లి లో జిల్లా రైతు శిక్షణా తరగతులు**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,**

**ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్**

కామేపల్లి, మే 20 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ఎరువుల కంపెనీలు పెంచుతున్న ధరలను నియంత్రణ చేయాల ని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.బుధవారం కామేపల్లి మండల కేంద్రంలో లావుడ్యా రామా అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో రాంబాబు, కృష్ణ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కు ముందే కంపెనీలు రెండు దఫాలుగా ఎరువులు ధరలు పెంచాయి అని అన్నారు. యూరియా,డిఎపి మినహా మిగతా ఎరువులు రెండు వేల రూపాయలు దగ్గర కి చేరాయి అని అన్నారు.పెరిగిన ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు రైతులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. ఇప్పటికే సంక్షోభం లో ఉన్న రైతులపై అదనపు భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వం ఎరువులు భారం రైతు పైన పడకుండా ధరలు నియంత్రణ చేయాలి అని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా రైతు శిక్షణా తరగతులు జూన్ మొదటి వారంలో రెండు రోజులు కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్డు ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నాం అని రైతులు విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు,సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీనివాసరావు, వీరాస్వామి, అంజయ్య, శాంతయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ దారులు ఈకేవైసీ ఆన్లైన్ ప్రక్రియకు సహకరించాలి

**- ఎంపీడీవో తాళ్లూరి రవి**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 20:**
పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం చేపట్టిన ఈకేవైసీ ఆన్లైన్ ప్రక్రియకు పెన్షన్ దారులు సహకరించాలని ఎంపీడీవో తాళ్లూరి రవి కోరారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో బుధవారం పెన్షన్ దారుల ఈపీకేవైసీ ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెన్షనర్ల ప్రక్రియను ఆన్లైన్లో నమోదు చేయడం వల్ల నకిలీ పెన్షన్లను అరికట్టవచ్చని అన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పెన్షనర్ల ఫేస్ లైవ్ అథేంటికేషన్ ద్వారా ఫొటో కాప్చర్ చేస్తారని తెలిపారు. దీంతో పెన్షన్ దారుల లైవ్ అథెంటికేషన్ పూర్తి అవుతుందని అన్నారు. అలాగే మీరు నిజమైన పెన్షన్దారులా కాదా అనేది నిర్ధారణ కోసమే ఈ ప్రక్రియ అని తెలిపారు. ఈ సర్వే ద్వారా అర్హులైన లబ్ధిదారుల పెన్షన్ ఆగిపోవడం జరగదని తెలిపారు. నిస్సందేహంగా మీ పెన్షన్ని లైవ్ అథేంటికేషన్ని పూర్తి చేసుకోవాలని దీనిపై ఎలాంటి సందేహాలు, అపోహాలు చెందవద్దని కోరారు.

# సిపిఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు




**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 20:**
రైతాంగ పోరాట యోధుడు, నిరాడంబర ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పాపకొల్లు, కాకర్ల, కొండ పూడి పలు గ్రామాల్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేతగా సుందరయ్యను కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన సుందరయ్య సామాజిక సమానత్వం, రైతు హక్కుల కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, ఊడల వెంకటేశ్వర్లు, బోడ అభిమిత్ర, రాచబంటి కోటేశ్వరరావు, జల్లిక రాధాకృష్ణ, వల్లమల చంద్రావు, లక్ష్మయ్య, ఇల్లంగి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**- రైతులు భూసార పరీక్షలను చేయించుకోవాలి**

**- పచ్చిరొట్ట ఎరువులతో సూక్ష్మ పోషకాలు సమతుల్యత**



**అన్నపురెడ్డిపల్లి మే 20 ప్రభాతవార్త:**
అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం బుధవారం జరిగింది. అశ్వరావుపేటలోని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు నీలిమ, శిరీష, హేమంత్ కుమార్ కార్యక్రమాన్ని రైతులుతో నిర్వహించారు. భూసార పరీక్షల ఆధారంగా సిఫారసు చేసిన మోతాదులోనే రైతులు నేలల్లో ఎరువులను వెయ్యాలని శాస్త్రవేత్తలు సూచనలు చేశారు. పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగాలును, సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. ఉద్యాన పంటలుతో అదనపు ఆదాయం పొందొచ్చని రైతులుకు తెలియజేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం అభివృద్ధి చెందుతోందని విశ్లేషించి. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె రాము, ఉప సర్పంచ్ కర్రీ వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణాధికారి ప్రశాంత్, రైతులు ఉన్నారు.

# ఎస్పీ ని కలిసిన పీఆర్టీయూ నాయకులు..



**పాల్వంచ టౌన్, మే 20 ప్రభాతవార్త:**
పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర సంఘ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజును మర్యాదపూర్వకం కలిసి పుష్పగుచ్చం అందించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దశమ బాబు, మోహన్, వివిధ మండలాల అధ్యక్షులు, రమేష్, రామస్వామి, బానోత్ శ్రీనివాస్, భాస్కర్ పాల్గొనడం జరిగింది.

# కిషోర్ బాలికలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి...

**- మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా..**



**సత్తుపల్లి మే 20 ప్రభాతవార్త:**
యుక్తవయసు ఉన్న బాలబాలికలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా సూచించారు. సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మెప్మా, ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై పై విధంగా అన్నారు. 15 సంవత్సరాలు పైబడి 18 సంవత్సరాలు లోపు ఉన్న కిషోర్ బాలికలు బయట ఆహార పదార్థాలు తినటాలు మానేసి ఇంట్లో చేసుకున్న పదార్థాల్ని వాడి ఆరోగ్యం అంతగా ఉండాలని ఆమె బాలికలకు సూచించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల గ్రూపు కుటుంబాలలోని బాలబాలికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపరిండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, హాస్పటల్ వైద్యులు డాక్టర్ షేక్ ఖాసిం, డాక్టర్ వసుమతి దేవి, డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సాత్విక్, ఏరియా హాస్పిటల్ సిబ్బంది, గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




# ఈనెల 31 వరకు పీఎంజేజేబీవై, పీఎంఎస్బీవై భీమా పథకాల రెన్యువల్

**కొత్తగూడెం టౌన్, మే 20 ప్రభాతవార్త:**
పీఎంజేజేబీవై, పీఎంఎస్బీవై భీమా పథకాల రెన్యువల్ రేపటి నుంచి ఈ నెల 31 వ తేదీ మధ్య జరుగుతుందని, బ్యాంక్ ఖాతాలో తగినంత నగదు ఉంచవలసిందిగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామిరెడ్డి బ్యాంక్ ఖాతాదారులకు సూచించారు. పీఎంజేజేబీవై పథకం 1850 ఏళ్ళ వయసు వారికి కేవలం సంవత్సరానికి 436 రూపాయిల ప్రీమియం తో రెండు లక్షల జీవిత భీమా అందిస్తుందని, పీఎంఎస్బీవై పథకం 1870 ఏళ్ళ వయసు వారికి సంవత్సరానికి కేవలం 20 రూపాయిల ప్రీమియం తో రెండు లక్షల ప్రమాద భీమా అందిస్తుందని తెలిపారు. అన్ని బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ శాఖల్లో ఈ పథకం అందుబాటులో ఉందని తెలిపారు.

# కార్పొరేటర్ "కూరపాటి"కి సన్మానం

**కొత్తగూడెం టౌన్, మే 20 ప్రభాతవార్త:**



బీసీ టైమ్స్ అండ్ బిసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన భట్రాజు సామాజిక వర్గం మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, సర్పంచ్లు, వార్డు మెంబర్లకు బుధవారం ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమాన్ని హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం మున్సిపాలిటీగా ఉన్న సమయంలో ఆయన సతీమణి విజయలక్షి ్మ గెలుపొంది అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఆ అభివృద్ధిని చూసి ఈసారి సుధాకర్ రాజుకు అవకాశం కల్పించి ఓటర్లు ఆశీర్వదించారని, రాజకీయంగా భట్రాజు సామాజిక వర్గానికి చెందిన వారు మరింత ఉన్నత స్థానాలు చేరుకోవాలని వక్తలు ఆకాంక్షించారు.



# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**పెనుబల్లి మే 20, ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు మనవడు, ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం నందమూరి అభిమానులు ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెనుబల్లి ఏరియా వైద్యశాల నందు రోగులకు బ్రెడ్డు. పండ్లు అందజేశారు.



అనంతరం వి ఎమ్ బంజర్ సెంటర్లో జూనియర్ ఎన్టీఆర్ భారీ జన్మదిన కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అభిమానుల ఆధ్వర్యంలో బస్టాండ్ లోని ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు సాంబ, రమ్మి అనిల్, సుభాని, బాలకృష్ణ, అజిష్, తాళ్లూరి.రమేష్, భూక్య.ప్రసాద్, మేకతోట్టి కాంతయ్య, వంగా గిరిజ, గోగినేని రమేష్, మందడపు అశోక్ కుమార్, ఆచంటి.శ్రీనివాసరావు, గుంట్రూ.ప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ఇద్దరి అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన 2 టౌన్ సిఐ**

**రుద్రంపూర్, మే 20 ప్రభాతవార్త:**

రెండు నెలల క్రితం జరిగిన సంఘటనలో దాడికి పాల్పడిన ఇద్దరినీ బుధవారం కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఇందుకు సంబందించిన వివరాలను సిఐ ప్రతాప్ వెల్లడించారు. మర్చి 20న రాత్రి 11:40 గంటల సమయంలో కట్ట శ్రీనివాస్, నేరేడుమల్లి నవదీప్ లు కృషి విజ్ఞాన కేంద్రం వెళ్లే దారిలో కల్వర్టు వద్ద బొల్లి కార్తీక్ ను డబ్బులు విషయంలో గొడవపడి ఇరువురు కర్రలతో బొల్లి కార్తిక్ పై దాడి చేసారు. ఈ ఘటనలో బొల్లి కార్తిక్ కి ముక్కుకు బలమైన గాయం కాగా బాధితుడు మర్చి 22న ఫిర్యాదు చేసారు. దాడికి పాల్పడిన కట్ట శ్రీనివాస్ పై, నేరేడుమల్లి నవదీప్ పై, ఫోన్లో దూషించిన



నేరేడుమల్లి సందీప్ పై కేసు నమోదు అయినది. అట్టి కేసులో ముద్దాయిలు కట్ట శ్రీనివాస్, నేరేడుమల్లి నవదీప్ ని బుధవారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించామని చెప్పారు.

## ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన డిఎంహెచ్ఓ

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**గుండాల, మే 20 ప్రభాతవార్త :**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ గురువారం ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పిరేషన్ బ్లాక్ లో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, ఆస్పత్రి ప్రాంగణంలోని పారిశుద్ధ్య నియమావళిని వారు పరిశీలించారు. అలాగే కాయకల్ప లో భాగంగా శెట్టిపల్లి, సాయనపల్లి, ముత్తాపురం సబ్ సెంటర్ లను పరిశీలించి సబ్ సెంటర్ లలో ఉన్నటువంటి మోలిక వసతులను , రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా సరి సూచికోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సుదీప్ కు సూచనలు సలహాలు అందించారు. వితలపట్ల నిరక్ష్యం వహిస్తే సహించేది లేదని కఠిన చర్యలు



తప్పవని అన్నారు. ఎన్ క్వాస్ లో ప్రాథమిక వైద్య కేంద్రం సెలెక్ట్ అవ్వాలని దీనికి గాను ప్రతి ఒక్క సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో హెచ్ వి భూలక్ష్మి, పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లి రానున్న మంత్రి పొంగులేటి...

**- మూడు శాఖల అధికారులతో సమావేశం...**

**సత్తుపల్లి మే 20 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణం ఎమ్మార్ గార్డెన్ లో గురువారం జరగనున్న రెవిన్యూ, హోసింగ్ , ఫారెస్ట్ శాఖల సదస్సు రివ్యూ మీటింగ్ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్నారు. ఎమ్మార్ గార్డెన్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యే ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు ను అధికారులు తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ బుధవారం పరిశీలించారు. సత్తుపల్లి, ఏం సూరి ,పెనుబల్లి, మండలాల్లోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల



సమస్యలను ఈ సమావేశంలోపరిష్కరించుకోవటానికి అవకాశం ఉంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నారు. సభ ఏర్పాట్లను సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, తాసిల్దార్ కుందూరు లక్షి ్మ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు గాది చెన్నారావు ఎండి కమల్ పాషా తదితరులు పరిశీలించారు.

## కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద్ సోదరుడు మృతి...

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే....**

**సత్తుపల్లి మే 20 ప్రభాతవార్త :**



రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ సోదరుడు డాక్టర్ మట్ట బాబురావు బుధవారం మృతి చెందారు. సత్తుపల్లి పట్టణంలోని ఆశ ఆస్పటల్ వీధిలో నివాసం ఉంటున్న డాక్టర్ మట్ట బాబురావు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్లు స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బాబురావు అంతిమ యాత్రలో ఎమ్మెల్యే దంపతులు, సోదరుడు డాక్టర్ మట్టా సత్యనారాయణ, పాల్గొన్నారు.

**- నివాళులర్పించిన బిజెపి నాయకులు....**

డాక్టర్ మట్ట బాబురావు ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న



బిజెపి నాయకులు స్వగృహానికి వెళ్లి పార్థీవా దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పట్టణ బిజెపి అధ్యక్షులు బానోతు విజయ్, దంత వైద్యులు డాక్టర్ నూత ల కంటి పెద్దిరాజు, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ లు ఉన్నారు.

## ఆన్ లైన్ లో మందుల విక్రయాలు నిషేధించాలి

**కెమిస్ట్రీలు ప్రజారోగ్యం కోసం పాటుపడాలి**

**మెడికల్ షాప్ అసోసియేషన్ సభ్యులు**

**కారేపల్లి మే20 ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో ఆన్ లైన్ ద్వారా మందుల విక్రయాలు విపరీతంగా పెరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం నిషేధించాలని సింగరేణి మండల కెమిస్ట్రండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నేతలు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో అఖిలభారత కెమిస్ట్ అండ్ డ్రగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమే 20న బుధవారంనిర్వహించ తలపెట్టిన పిలుపులో భాగంగా సింగరేణి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులందరితో కలిసి కారేపల్లిలోని సినిమా హాల్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఆన్ లైన్ లో మందుల విక్రయాలను నిషేధించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.




## మధిరలో మెడికల్ షాపులు బంద్ సంపూర్ణం

**మధిర మే 20 ప్రభాతవార్త:**



ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన బంద్‌కు మధిరలో విశేష స్పందన లభించింది. పట్టణంలోని మెడికల్ షాపులన్నీ స్వచ్ఛందంగా మూసివేసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బి. గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, కోశాధికారి వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫార్మసీ రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ చేపట్టినట్లు తెలిపారు. అక్రమ ఈఫార్మసీల నియంత్రణ, మందులపై భారీ డిస్కౌంట్ల నియంత్రణ, జీఎస్ఆర్ 220(ఈ) నిబంధనల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా మందుల విక్రయాలు పెరగడంతో చిన్న, మధ్య తరహా మెడికల్ దుకాణాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోగుల భద్రత, నాణ్యమైన ఔషధాల సరఫరా, ఫార్మసీ రంగ పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దొడ్డ మురళి, వై. రాము, వెచ్చ శ్రీను, వి. అనంత రామయ్య, కె. వంశీ, జి. రామ శ్రీను, వెంకట్, సాగర్ శ్రీను, మెడికల్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో మెడికల్ షాపులు బంద్ విజయవంతం....

**- తాసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన అధ్యక్ష, కార్యదర్శులు గాంధీ, మురళి...**

**సత్తుపల్లి మే 20 ప్రభాతవార్త :** ఆన్లైన్ ఫార్మసీల అక్రమ విక్రయాలు, చైన్ ఫార్మసీల మితిమీరిన డిస్కౌంట్లకు నిరసనగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట (ఏఐఓసిడి), డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా ఎల్ఫేర్ అసోసియేషన్ ( డి సి ఓ ఐ డబ్ల్యూ ఏ) సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట అసోసియేషన్ ( టిడిసిడిప) ఆధ్వర్యంలో సత్తుపల్లిలో బుధవారం మెడికల్ షాపులు బంద్ విజయవంతంగా జరిగింది. ఈ బంద్ కు సత్తుపల్లి మెడికల్ అసోసియేషన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, గుడిపూడి గాంధీ, కూసం పూడి మురళి, కోశాధికారి వనమా శ్రీనివాసరావు, తదితర అసోసియేషన్ సభ్యులఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ షాపులు అన్ని బంద్ చేయించారు. అనంతరం ఆన్లైన్ చైన్ ఫార్మసీల అనైతిక డిస్కౌంట్ విధానాలపై నియంత్రణ చేయాలని, చిన్న తరహా రిటైల్ వ్యాపారుల మనుగడకు కాపాడేలా ట్రేడ్ మార్జిన్లను రక్షి ంచాలని, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నకిలీ, నాణ్యత లేని మందులు సరఫరాలను అడ్డుకోవాలని, తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కుందూరు లక్షి ్మకి గాంధీ,మురళి, శ్రీనివాసరావులు, ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో దండు రాము, మెడికల్ అసోసియేషన్ సభ్యులు హాజరైన వారిలో ఉన్నారు.



# బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి

**- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీల సహకారం అవసరం**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మే 20 ప్రభాతవార్త:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. బీఎల్‌వోలు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమానికి రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. జూన్ 2026 నుండి బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని, ప్రతి ఓటరు ఇంటిని కనీసం ఒక్కసారైనా సందర్శించి అవసరమైతే మూడు సార్లు వరకు వెళ్లి ఫారాలు సేకరిస్తారని చెప్పారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియ జూన్ 26 నుండి ప్రారంభమై జులై 24 లోపు పూర్తవుతుందని తెలిపారు. అనంతరం జులై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించి, జులై 31 నుండి ఆగష్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని చెప్పారు. అక్టోబర్ 01న తుది ఓటరు జాబితా ప్రచురణ ఉంటుందని తెలిపారు. చిరునామా మార్పులు, ఇతర సవరణల కోసం ఫారం8 ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఓటర్లు తమ పేరు ఎస్ఐఆర్2002 జాబితాలో ఉందో లేదో తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక



వెబ్‌సైట్ లేదా ఈసీఐ ఓటర్స్ పోర్టల్‌లో"సెర్చ్ బై ఎలెక్టర్ డిటైల్స్" ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారు ఫారం6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చుని, 01 అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే వారికీ అవకాశం ఉంటుందని తెలిపారు. ఫారం నింపడంలో లేదా వివరాల ధృవీకరణలో సహాయం కోసం బీఎల్‌వోలు, 1950 హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ మరియు "బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో" సౌకర్యాలను వినియోగించుకోవచ్చని సూచించారు. విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగం చేస్తున్న ఓటర్ల తరపున కుటుంబంలోని పెద్ద సభ్యుడు ఫారం నింపి బీఎల్‌వోకు సమర్పించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యత, ఫారాల నింపే విధానంపై రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి రాంబాబు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి దేవి ప్రసన్న, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధి కంచర్ల జమలయ్య, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్ లో సమస్యల పరిష్కారానికి కృషి

**ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**రుద్రంపూర్, మే 20 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఐఎన్టియుసి ఫిట్ కమిటీ సమావేశం ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐఎన్డీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొన్నారు, ముఖ్యంగా ఏరియా వర్క్ షాప్ లో ఉన్న సమస్యలను వైస్ ప్రెసిడెంట్ కి తెలియజేయడం జరిగింది, వర్క్ షాప్ నందు టెక్నీషియన్స్ మరియు క్లర్క్స్, రిటైర్మెంట్, అయిన తర్వాత వారి స్థానాలు ఖాళీగా ఉంటున్నాయి, వారి స్థానాల్లో క్లర్క్స్ మరియు టెక్నీషియన్లను భర్తీ చేయాల్సిందిగా కోరడమైనది, ముఖ్యంగా వర్క్ షాప్ లో మిషన్ సెక్షన్, పంపు సెక్షన్, ఇండోర్ ఎలక్ట్రికల్ సెక్షన్,లలో ఈ.ఓ.టి ఏర్పాటు చేయాలని అది లేకపోవడంతో బరువైన వస్తువులు లేపి మిషన్ మీద ఎక్కియడానికి ఇబ్బంది కలుగుచున్నది, అయినా కూడా ఇబ్బంది పడుతూ ప్రతి పనిని నిబద్ధతతో ప్రొడక్షన్ ఆటంకం కలగా కుండా పంపులు, మోటార్లు, గేర్ బాక్స్, లు రిపేర్ చేసి ఇవ్వడం జరుగుచున్నది, కానీ ఆదివారం వచ్చేసరికి వర్క్ షాప్ నందు పంపు సెక్షన్, మిషన్ సెక్షన్, ఎలక్ట్రికల్ ఇండోర్ సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్ నందు ప్లేడేలు ఇవ్వడం లేదు, కావున పైన తెలిపిన సెక్షనులకు ప్లేడేలు కల్పించాలని కోరడం జరిగింది, స్టోర్స్ సంబంధించిన వర్క్ చేయడానికి ఒక క్లర్క్ ను భర్తీ చేయాలని, వర్క్ షాప్ నందు మ్యాన్ పవర్ పెంచే విధంగా చూడాలని, తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ వర్క్ షాప్ లో ఉన్న సమస్యలపై జనరల్ మేనేజర్ తో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది, ఈ సమావేశంలో ఫిట్ కార్యదర్శి ఎండి.సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి మెంగని అశోక్, నాయకులు,ఎస్డి.యాకుబుద్దీన్, బొజ్జ వెంకటస్వామి, సలిగంటి తిరుపతి, సముద్రాల శ్రీనివాస్, చందులాల్, కిరణ్ కుమార్, బాబుద్దీన్, ఖాజా పాషా, అస్గర్ అలీ, గౌస్ మహమ్మద్, కొప్పుల కుమార్, శ్రీమన్నారాయణ, బింగి గోపాల్, కళ్యాణ్, బండి సంపత్, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ శర్మ, సుందర్ రాజ్, బి.శ్రీనివాస్, అల్తాఫ్, ఎస్ కే రియాజ్, పరశురాం, తెల్లాకుల రమేష్, కట్ట నరసింహ రావు, ప్రభాకర్, మేకల గిరిబాబు, శ్రీహరి, సందు.మహేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ రాజు, పి.ఆర్.సి.రెడ్డి, రెడ్డి బాలరాజు, వేణుగోపాల్, జివిఎల్ శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, సమ్మయ్య, సారా సాంబయ్య, జాన్సన్, మోహన్లాల్, ఎల్లయ్య, దుర్గ, వాసంతిక, రమణ, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మే 20 ప్రభాతవార్త:**



ఆరుగాలం కష్టించి ధాన్యం పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలును వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు. పాల్వంచ మండలం పరిధిలోని సోములగూడెం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పాలకవర్గం సభ్యులు బుధవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని, తూర్పార పట్టే విధానాన్ని, రైతులు తూకం వేయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని అన్నారు. త్వరలో రాష్ట్రంలో వర్షాలు పడే ప్రమాదం ఉందని, అధికారులు మిల్లర్లతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ధాన్యాన్ని మిల్లుల్లో దించుకునేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ , డైరెక్టర్ భూక్యా కిషన్, సొసైటీ సి.ఇ.ఓ. ఏ. లక్ష్మీ మనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## జనగణనకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలి

**డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మే 20 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న జనగణన నమోదుకు వచ్చే సిబ్బందికి సరైన వివరాలు తెలిపి, సహకరించాలని డీసీఎంస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాతపాల్వంచ గడియకట్టలోని కొత్వాల స్వగృహంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో, కొత్వాల సతీమణి 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రారంభించారు. జనగణన సిబ్బందికి కొత్వాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు, చేపట్టే నిర్ణయాలు, గ్రామ, పట్టణాల అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన, వంటి కార్యక్రమాలు అన్నీ జనాభా లెక్కల ఆధారంగానే ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ కూడా జనగణనకు వచ్చే సిబ్బందికి సమగ్ర సమాచారం ఇవ్వాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్ సోడి పద్మ, వీరబోయిన కిషోర్, కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పెన్షన్ దారులు ఈకేవైసీ ఆన్లైన్ ప్రక్రియకు సహకరించాలి

**ఎంపీడీవో తాళ్లూరి రవి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 20:**



పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం చేపట్టిన ఈకేవైసీ ఆన్లైన్ ప్రక్రియకు పెన్షన్ దారులు సహకరించాలని ఎంపీడీవో తాళ్లూరి రవి కోరారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో బుధవారం పెన్షన్ దారుల ఈపీకేవైసీ ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెన్షనర్ల ప్రక్రియను ఆన్లైన్లో నమోదు చేయడం వల్ల నకిలీ పెన్షన్లను అరికట్టవచ్చని అన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పెన్షనర్ల ఫేస్ లైవ్ అథేంటికేషన్ ద్వారా ఫొటో కాప్చర్ చేస్తారని తెలిపారు. దీంతో పెన్షన్ దారుల లైవ్ అథెంటికేషన్ పూర్తి అవుతుందని అన్నారు. అలాగే మీరు నిజమైన పెన్షన్‌దారులా కాదా అనేది నిర్ధారణ కోసమే ఈ ప్రక్రియ అని తెలిపారు. ఈ సర్వే ద్వారా అర్హులైన లబ్ధిదారుల పెన్షన్ ఆగిపోవడం జరగదని తెలిపారు. నిస్సందేహంగా మీ పెన్షన్‌ని లైవ్ అథేంటికేషన్‌ని పూర్తి చేసుకోవాలని దీనిపై ఎలాంటి సందేహాలు, అపోహలు చెందవద్దని కోరారు.

## సిపిఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 20:**



రైతాంగ పోరాట యోధుడు, నిరాడంబర ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పాపకొల్లు, కాకర్ల, కొండ పూడి పలు గ్రామాల్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేతగా సుందరయ్యను కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన సుందరయ్య సామాజిక సమానత్వం, రైతు హక్కుల కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, ఊడల వెంకటేశ్వర్లు, బోడ అభిమిత్ర, రాచబంటి కోటేశ్వరరావు, జల్లిక రాధాకృష్ణ, వల్లమల చంద్రావు, లక్ష్మయ్య, ఇల్లంగి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నుంచి కాళేశ్వరంకు ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక బస్సు

**కొత్తగూడెంటౌన్,ప్రభాతవార్త :**

ఈ నెల 21వ తేదీ నుంచి జరుగుతున్న సరసర్వతి పుష్కరాల కొరకు కొత్తగూడెం నుంచి ఇల్లందు, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, భూపాలపల్లి మీదుగా కాళేశ్వరంకు ప్రత్యేక బస్సు కొత్తగూడెం నఉంచి ఉదయం 6 గంటలకు బయలుదేరుతుందని, కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలియజేశారు. ప్రతి రోజు సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వెళ్ళు భక్తుల కొరకు ఎక్స్‌ప్రెస్ బస్సు ఏర్పాటు చేశామని, పెద్దలకు రూ.410, పిల్లలకు రూ.220 చార్జ్ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

-వరద సహాయక శిబిరాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలి

-మ్యాన్‌హోల్స్ మూసివేత, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపుకు ప్రాధాన్యత

-వరద విపత్తుల సన్నద్ధతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, మే20, ప్రభాత వార్త :**

సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వరద విపత్తుల సన్నద్ధత సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొని అధికారులతో ఖమ్మం, ఎదులాపురం మున్సిపాలిటీలు, సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. గత అనుభవాలను పరిశీలిస్తే ఖమ్మం, ఎదులాపురం ప్రాంతాలు వరదల ప్రభావానికి అధికంగా ప్రభావానికి గురవుతున్నాయని తెలిపారు. నీటి మట్టం 16 అడుగులకు చేరుకుంటే మొదటి దశ హెచ్చరిక, 19 అడుగులకు రెండవ దశ హెచ్చరిక, 24 అడుగులకు చివరి దశ హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు, ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలు సహకరించకపోయినా ప్రాణనష్టం జరగకుండా అవసరమైన పరిస్థితుల్లో తప్పనిసరిగా ఎవాక్యుయేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలని, సహాయక శిబిరాలకు అవసరమైన వస్తువులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పడవలు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, జిప్ కవర్లు తదితర సామగ్రిని సిద్ధంగా ఉంచడంతో పాటు మంచి ఈతగాళ్లను గుర్తించి అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని, అవి ముంపు ప్రాంతాలకు సమీపంలో ఉండేలా చూడాలని సూచించారు. వరదల సమయంలో ఎగువ, దిగువ ప్రాంతాల నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని తెలిపారు. వరదల సమయంలో ఇళ్ల కూలిపోవడం, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్లే అధికప్రాణనష్టం సంభవిస్తుందని పేర్కొంటూ అలాంటి ప్రమాదాలను పూర్తిగా నివారించేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి సహాయక శిబిరంలో ఆహారం, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి మూసివేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం తవ్విన ప్రదేశాలను స్పష్టంగా గుర్తించేలా డీమార్కేషన్ చేయాలని సూచించారు. వరదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. వరద ప్రవాహ మార్గాలు, ముంపు ప్రాంతాలపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత సమర్థవంతంగా ఉండాలని, వాతావరణ అంచనాల ప్రకారం ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. సరైన ప్రణాళిక జాగ్రత్తలతో వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ

జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి




**ఖమ్మం, మే 20, ప్రభాత వార్త :** ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు. ఖమ్మం ఖిల్లా మెట్ల వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించా మనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ, కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోవద్దు

టౌన్ ఏసిపి రమణమూర్తి

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త




ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై వీహెచ్ పి ,హిందూ వాహిని, బజరంగ్ దళ్, గో రక్షణ కమిటీ తో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712659111 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఇప్పటికే జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్బంగా ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశం

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త




రానున్న బక్రీద్ పం డుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏసీపీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు. అదేవిదంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై లు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం

## పార్టీ సభ్యత్వ సమన్వయకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మే 20 ;




కేసీఆర్‌ని మరలా ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష ్యం అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బుధవారం జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, వైరా, మధిర, ఇల్లందు నియోజకవర్గాల సమన్వయకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో అందరు కార్యకర్తలు కలిసి బేషజాలు లేకుండా పని చేయాలని సమన్వయకర్తలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి ఎలా అధికారంలోకి వచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని ఎవరెన్ని ఇబ్బందులకు గురిచేసిన ఎదుర్కొంటామని కేసీఆర్ని




మరలా ముఖ్యమంత్రిని చేసేంత వరకు విశ్రమించేది లేదని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రతి బూత్ కు ఇద్దరు కార్యకర్తల చొప్పున కమిటీలు వేసుకొని నిబద్దతతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, నాయకులు కూరాకుల నాగభూషణం, గుండాలకృష్ణ, ఖమర్, దిండిగాల రాజేందర్, మంజుల, గిరిబాబు, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటి కోసం నిధులు మంజూరు చేసిన పాయం

## - 4 లక్షల రూపాయలతో హ్యాండ్ బోర్లు ఏర్పాటు

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 20;**

మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ కి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తో మారుమూల గ్రామమైన వెంకటాపురం లో రెండు హ్యాండ్ బోర్లు మంజూరయ్యాయి.స్థానిక సర్పంచ్ మూలమ్మ విజ్ఞప్తి కి స్పందించన ఎమ్మెల్యే వేసవి కాలం దృష్ట్యా వెంటనే 4 లక్షల రూపాయలు మంజూరు చేసి బోర్లు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, అంకుశావలి ఉపసర్పంచ్ రసూల్ బీ వార్డు సభ్యులు గుండి మంగమ్మ, మడకం శరత్, జానకిరావు, సున్నం అంజి, మడకం భద్రయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.




# ఆన్ లైన్ మందుల విక్రయానికి నిరసనగా ర్యాలీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 20:** ఆన్‌లైన్ మందుల విక్రయం



విధానానికి వ్యతిరేకంగా మణుగూరు పట్టణం లో మణుగూరు సబ్ డివిజన్ మెడికల్ షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ ఇండియా మెడికల్ షాప్స్ అసోసియేషన్ వారి పిలుపు మేరకు మెడికల్ షాప్స్ బంద్ చేసి నిరసన తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరక గూడెం మండలాల మెడికల్ షాప్స్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేత

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 20:**

మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చా నరసింహారావు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామంలో తాగునీరు,రహదారులు, డ్రైనేజీ,విద్యుత్, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా వాటి పరిష్కారానికి తగిన చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి,తూము వీర రాఘవులు,బారాజు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ సవరణ జాబిత ప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలి

## - భద్రాచలం ఐటీడీఏ పీవో, పినపాక సహాయ ఎన్నికల అధికారి బి. రాహుల్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 20:**

పినపాక నియోజకవర్గంలోని సర్ (ఎస్ ఐఆర్) ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు రాజకీయ ప్రజాప్రతినిధులు సంబంధిత బి ఎల్ వో లకు ఓటర్ సవరణ జాబిత ప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు పినపాక నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి బి. రాహుల్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు లోని తహసిల్దార్ కార్యాలయం సమావేశం మందిరంలో పినపాక నియోజకవర్గంలోని 245 పోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ, మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ సంబంధిత రాజకీయ నాయకుల ప్రజా ప్రతినిధులతో కలిసి సంబంధిత బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఈనెల 15 నుండి 22 వరకు ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభమైనందున ఈ నెల 24న బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి పారాలను పంపిణీ చేయడానికి వెళుతున్నందున సంబంధిత రాజకీయ ప్రజా ప్రతినిధులు మీ తరఫున ప్రత్యేకంగా బిఎల్ఎ ను అపాయింట్ చేసి సర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు బి ఎల్ వో లకు సహకరించే విధంగా



చూడాలని అన్నారు. పినపాక నియోజకవర్గం లోని ప్రజలకు బి ఎల్ వో, బి ఎల్ ఎ ల పేరు, మొబైల్ నెంబర్, పోలీస్ స్టేషన్ వివరాలు తెలిసేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని, బి ఎల్ ఓ మరియు బిఎల్ఎ లు ఇద్దరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రముఖుల పేర్లు కూడా ఓటర్ జాబితాలో నమోదు చేయాలని, ఫారం6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని ఆయన అన్నారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను తయారు చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ జూన్ 24 నుండి జూలై 25 వరకు చేపట్టి బిఎల్వోలు ఇంటింటికి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ఈ సమావేశం లో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్, వివిధ పార్టీల ప్రతినిధులు, ఆర్ ఐ లు అనూష, రమేష్, గోపి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగు పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ

## - రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి..

## - మణుగూరు ఏవో రాహుల్ రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త మే 20:**

మణుగూరు మండల రైతులకు ఉపయోగపడే విధంగా మణుగూరు పీఎస్ సీఎస్ ఆధ్వర్యంలో జీలుగు పచ్చిరొట్టె విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి రాహుల్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరుల తో మాట్లాడారు. ప్రస్తుతం 90 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఒక్కో 30 కిలోల సంచి పూర్తి ధర రూ. 4,905 కాగా, రైతులకు సబ్సిడీ అనంతరం రూ. 2,452.50కే అందజేస్తున్నారు. ఒక సంచి సుమారు మూడు ఎకరాల విస్తీర్ణానికి సరిపోతుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో జీలుగ పచ్చిరొట్టె పంటను సాగు చేయడం ద్వారా భూమి సారాన్ని పెంచుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ పంట భూమిలో సేంద్రియ పదార్థాల శాతాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, తదుపరి పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తుందని అన్నారు. దీని వలన రసాయన ఎరువుల వినియోగం తగ్గి, పంట దిగుబడులు మెరుగుపడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మణుగూరు మండల రైతులు వినియోగించుకొని సబ్సిడీపై అందిస్తున్న జీలుగ విత్తనాలను పొందాలని అధికారులు కోరారు. రైతులు పట్టాపాసుబుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తో రావాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు డాక్టర్ కొమరం లక్ష్మణరావు, హారిక లు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 20:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మణుగూరు మండలంలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్ ) ద్వారా మంజూరైన రూ.12 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 20:**

మణుగూరు మండలం గాంధీ నగర్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన పాంద్ర వరలక్ష్మి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, ఇప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఇప్పల సింగారం ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రటరీ దొబ్బల వెంకటప్పయ్య, ఎస్. గణేష్ రెడ్డి,



తిరుమలేష్, కూచిపూడి బాబు, జిల్లా ముఖ్య నాయకులు, ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు నియంత్రణ చేయాలి

**కామేపల్లి, మే 20 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ఎరువుల కంపెనీలు పెంచుతున్న ధరలను నియంత్రణ చేయాల ని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కామేపల్లి మండల కేంద్రంలో లావుడ్యా రామా అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో రాంబాబు, కృష్ణ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కు ముందే కంపెనీలు రెండు దఫాలుగా ఎరువులు ధరలు పెంచాయి అని అన్నారు.

# మొక్కజొన్న, వడ్లను కొనుగోలు చేయాలని ఆందోళన

**- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందులో రైతుల ఆధ్వర్యంలో సడక్ బంద్**

ఇల్లందు అర్బన్, మే 20, ప్రభాతవార్త:



మొక్కజొన్న, వడ్లను యుద్ద ప్రాతిపదికన కొనుగోలు చేయాలని, దళారీలను కట్టడి చేయాలని, మద్దతు ధర చెల్లించాలని, కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎమ్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు న్యూడెమోక్రసీ కార్యాలయం నుండి వందలాది మంది రైతులు ప్రదర్శన నిర్వహించి కొత్త బస్టాండ్ సెంటర్లో సడక్ బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలపై గత నెల రోజులుగా రైతాంగం ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వం సకాలంలో వరిధాన్యం,



మొక్కజొన్నలు కొనుగోలు చేయకపోవడం వలన కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లించకపోవడం వలన వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అకాల వర్షాలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు తక్షణమే పంటలు కొనుగోలు చేయాలని, దళారీలను అరికట్టాలని, కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లించాలని, తడిసిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తరుగు పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని, కళ్ళాల్లో ఉన్న ధాన్యానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్పందించడంతో ఇల్లెందు సిఐ గారు జోక్యం చేసుకోని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పొడుగు నరసింహారావు, సూర్ణపాక నాగేశ్వరరావు, పూనెం రంగయ్య, యదళ్ళపల్లి సత్యం, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, పర్శిక రవి, మూడు మాలు, మోకాళ్ళ కృష్ణ, జరుపుల కిషన్, భూక్యా మంగ్యా, వాంకుడోత్ మోతిలాల్, కల్తీ కోటమ్మ, నరాటి వెంకన్న, ఎల్. చిన్నస్వామి, గుర్రం యాదగిరి, సామెల్, గొగ్గెల రాజు, చింత నరసింహారావు, తేజావత్ లాలు, గూళ్ల సదయ్య, వాంకుడోత్ శ్రీను, తుడుం శ్రీను, బొమ్మెర్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి: టీయుసిఐ

ఇల్లందు అర్బన్ మే 20, ప్రభాతవార్త:

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లందులో ఎల్లన్న విజ్ఞాన భవనంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు 9వేల రూపాయల పెన్సన్స్ ఇవ్వాలని, పమాద ఇతర పథకాల అమలులో ప్రైవేట్ ఏజెన్సీలు రెన్యువల్ చేసే పద్ధతి నిలిపివేయాలనీ, ప్రైవేట్ సంస్థలతో నిర్వహించే ఆరోగ్య పరీక్షలనురద్దు చేయాలనీ ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యాన్ని కల్పించాలనీ, పెండింగ్ క్లెయిమలను వెంటనే పరిష్కరించాలనీ, రైతాంగం మాదిరి భవన నిర్మాణ



కార్మికులకు సహజ మరణానికి 5 లక్షలు ప్రకటించాలనీ, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, లేబర్ అడ్డాలలో వేసవి కాలంలో కార్మికులకు షెల్టర్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలనీ తదితర డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన, ధర్నా కార్యక్రమం లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు, సహాయ కార్యదర్శి భాస్కర్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీలపై కెమిస్టుల సమరం

- ఇల్లందులో మెడికల్ షాపుల బంద్ సంపూర్ణం
- కార్పొరేట్ డిస్కౌంట్లతో చిన్న వ్యాపారుల మనుగడ ప్రశ్నార్థకం
- నకిలీ మందుల నివారణకు జీఎస్ఆర్ 220ను ఉపసంహరించుకోవాలని డిమాండ్
- జగదాంబ సెంటర్ నుంచి పటేల్ చౌక్ వరకు భారీ ర్యాలీ

ఇల్లందు, మే 20, ప్రభాతవార్త:



ఆన్‌లైన్ మందుల విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని, చిన్న వ్యాపారుల పొట్టగొడుతున్న కార్పొరేట్ శక్తుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఇల్లందులో బుధవారం నిర్వహించిన మెడికల్ షాపుల బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు స్థానిక వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను






మూసివేసి నిరసన తెలిపారు. బంద్ నేపథ్యంలో స్థానిక జగదాంబ సెంటర్ నుండి ఆమ్ బజార్ మీదుగా పటేల్ చౌక్ వరకు మెడికల్ షాప్ నిర్వాహకులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.

**- కార్పొరేట్ డిస్కౌంట్లను అరికట్టాలి**

ఈ సందర్భంగా ఇల్లందు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు మాట్లాడుతూ, ఆన్‌లైన్ ఫార్మసీల పేరుతో కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న భారీ డిస్కౌంట్ల వల్ల జీవనోపాధి కోల్పోతున్న చిన్న మందుల షాపుల మనుగడను కాపాడాలని కోరారు. తక్షణమే ఖిజీఎస్ఆర్ 817ఖి నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. "ఆన్‌లైన్ విక్రయాల వల్ల నాణ్యత లేని, నకిలీ మందులు మార్కెట్లోకి వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న నాణ్యతలేని నకిలీ మందుల వ్యాప్తిని అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం జిఎస్ఆర్ 220 ను వెంటనే ఉపసంహరించుకోవాలి. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు పోరాటం ఆపేది లేదని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ అహ్మద్, రామారావు, శ్యామ్, కుమార్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర**

ఇల్లందు, మే 20, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ సూచించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో రాజీ పడొద్దు.. మరో నాలుగు దఫాల్లో ఇండ్ల మంజూరు! ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, రాబోయే రోజుల్లో మరో నాలుగు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా భారీ ఎత్తున ఇండ్లను మంజూరు చేస్తున్న ఘనత ఒక్క తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు అర్హులైన నిరుపేదలందరికీ సొంతింటి భాగ్యం. రానున్న రోజుల్లో మరో నాలుగు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. నిర్మాణాల్లో లబ్ధిదారులు ఖచ్చితంగా నాణ్యత పాటించాలి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భోళ్ల సూర్యం, 20వ వార్డు కౌన్సిలర్ జాఫర్, పార్టీ నాయకులు వాజీద్, జేమ్స్ విక్కీ, యండి ఖాదర్, గోపి, నరేష్‌లతో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత్రికేయుడిని పరామర్శించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**ఇల్లందుఅర్బన్, మే 20, ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయలై హైదరాబాద్ లో ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన ఇల్లందు ఏబిఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బొమ్మగాని రమేష్ ను బుధవారం ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాటేటి మధు, తాడురి శేఖర్, ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. ఏబిఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బొమ్మగాని రమేష్ త్వరగా కోలుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు చాగర్ల సంతోష్, ఉపాధ్యక్షుడు కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శులు షేక్ చాంద్, గుగులోత్ రాజేష్, రఫీ, సభ్యుడు గంట మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*దమ్మపేట, మే 20, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గండుగులపల్లి



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిసి వసంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు హెల్పర్లకు ఏప్రిల్ నెల వేతనం ఇంతవరకు రాలేదని అన్నారు. వేతనాలు రాకపోతే ఎంత ఇబ్బందిగా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలని అంగన్వాడి ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టు మిట్టాడుతున్నారని అన్నారు. కొత్తగా ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయడం లేదని వీటిని వెంటనే వెనక్కి తీసుకుని అన్ని యాప్స్ సౌకర్యాలతో 5జి నెట్‌వర్క్ ఫోన్లు అందజేయాలని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సోయం సూరమ్మ, నడిది కృష్ణవేణి, జయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్థూపం ఎర్రరంగు.. నివాళులర్పించింది బీఆర్ఎస్ నాయకులు

### దొడ్డా నారాయణకు నివాళులు...

*తల్లాడ, మే 20, ప్రభాతవార్త*

దివంగత మార్క్సిస్టు పార్టీ నాయకుడు, అన్నారుగూడెం మాజీ సర్పంచ్ దొడ్డా నారాయణ 41వ వర్ధంతి వేడుకలు బుధవారం అన్నారుగూడెం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దివంగత దొడ్డా నారాయణ



మార్క్సిస్టు పార్టీ నాయకుడిగా చివరి వరకు పనిచేసి, అమరుడయ్యారు. ఆయన మరణానంతరం సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో భారీ స్థూపాన్ని నిర్మించగా ఆయన తనయుడు అయిన మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు గత ఆరు సంవత్సరాల క్రితం సిపిఎంకు బై బై చెప్పి, బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం ఆయన వర్ధంతి కావడంతో స్థూపం వద్ద చిత్రపటం ఏర్పాటు చేసి ఆయన అనుచరులు నివాళులర్పించారు. స్థూపం ఎర్రరంగులో ఉండగా నివాళులు మాత్రం బీఆర్ఎస్ నాయకులు అర్పించడం ఇటీవల జరిగిన ఎన్నికలలో సిపిఎం నాయకులు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయడం యాదృచ్ఛికంగా జరుగుతుండా భవిష్యత్తులో ఇంకెన్ని మలుపులు తిరుగుతాయో వేచి చూడాల్సి ఉంది. ఈ సందర్భంగా సర్పంచ్ గొడ్ల ప్రభాకంరావు, మారెళ్ళ దేవేందర్, దొడ్డా చిన్న శ్రీను, తుమ్మలపల్లి సత్యనారాయణ, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, ముచ్చింతల నరసింహారావు, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, సుంకర రోశయ్య, నున్నా వెంకటేశ్వర్లు, పేరసాని నరసింహారావు, తదితరులు దొడ్డా నారాయణ సేవలను కొనియాడారు.

## బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

*తల్లాడ, మే 20, ప్రభాతవార్త*

బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ ఎన్. వెంకట కృష్ణ విజ్ఞప్తి చేశారు. తల్లాడ, నారాయణపురం మస్జిద్ కమిటి సభ్యులతో బుధవారం పోలీస్‌స్టేషన్‌లో శాంతి చర్చలు జరిపారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ముస్లిం సోదరులు బక్రీద్‌ను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్, షేక్ కమాల్, షేక్ గాలిబ్ పాల్గొన్నారు.



## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

*దమ్మపేట రూరల్ మే 20 ప్రభాతవార్త :*

దమ్మపేట మండల కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్



జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు, అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తమ అభిమాన హీరో ఇంక మరెన్నో విజయాలు సాధించి భవిష్యత్ లో ప్రజా సేవలో రాణించాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ఎండి వలీపాషా, ఉయ్యాల లక్ష్మి ్మనారాయణ, సయ్యద్ మోలానా, పానుగంటి భార్గవ్, పిట్టల లాలూ, వేణు, ఉలవల. సాయి, సతీష్, రాజు, పాల్గొన్నారు.

## పేటలో మెడికల్ షాప్‌ల ఒకరోజు బంద్ జయప్రదం

### స్వచ్ఛందంగా మూసివేసిన దుకాణ దారులు

### భద్రాచలం రోడ్‌లో ఉద్రిక్తత

*అశ్వారావుపేట అర్బన్, మే 20, ప్రభాతవార్త:*

మెడికబీల అసోసియేషన్ పిలుపు మేరకు మండల కేంద్రం అశ్వారావుపేటలో బుధవారం నిర్వహించిన మెడికల్ షాపుల బంద్ విజయవంతమైంది. అసోసియేషన్ ఐక్యతను చాటుతూ డివిజన్ పరిధిలోని షాప్‌లను ఉదయం నుంచే నిర్వాహకులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. చిన్న, పెద్ద మందుల షాపులతో పాటు హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు, ఆసుపత్రుల అనుబంధ ఫార్మసీలు సైతం వ్యాపారాలను నిలిపివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. ముందస్తుగా ఇచ్చిన పిలుపు మేరకు ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్యులు అత్యవసర మందులను సిద్ధం



చేసుకొని ఉంచుకోవడంతో రోగులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తలేదు.

**భద్రాచలం రోడ్డులో ఉద్రిక్తత:**

డివిజన్ వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా సాగుతున్నప్పటికీ అశ్వారావుపేటలోని భద్రాచలం రోడ్డులో గల మెడిప్లస్ మెడికల్ షాప్ నిర్వాహకుడు బంద్‌లో పాల్గొనేందుకు నిరాకరించారు. బుధవారం ఉదయం ఆయన యథావిధిగా దుకాణాన్ని తెరవడంతో సమాచారం అందుకున్న అసోసియేషన్ నాయకులు అక్కడికి చేరుకున్నారు. డివిజన్ పరిధిలోని మిగిలిన 50 షాపుల వారు అసోసియేషన్ పిలుపును గౌరవించి బంద్ పాటిస్తుంటే, నువ్వు ఒక్కడివి ఎలా నడుపుతావని నాయకులు సదరు నిర్వాహకుడిని ప్రశ్నించారు. ఈ క్రమంలో అసోసియేషన్ ప్రతినిధులకు, నిర్వాహకుడికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, కొంతసమయం పాటు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎట్టి పరిస్థితుల్లోనూ తన మెడికల్ షాపును మూసివేసే ప్రసక్తే లేదని ఆయన మొండికేయడంతో అసోసియేషన్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.






## మెడికల్ షాపులు బంద్ విజయవంతం

*దమ్మపేట రూరల్ మే 20 ప్రభాతవార్త :*




దమ్మపేటలో మెడికల్ షాపుల బంద్ విజయవంతమైంది. దేశవ్యాప్తంగా 20వ తారీకు తలపెటతలపెట్టిన బంద్ దమ్మపేటలో పూర్తిస్థాయిలో బంద్ పాటించారు. ఆన్లైన్ లో మందులు విక్రయాలు, నకిలీ ఔషధ నియంత్రణ, మెడికల్ షాపుల సమస్యలు పరిష్కారం కొరకు మెడికల్ షాపులు బంద్ నిర్వహించారు.

## దమ్మపేటలో చలివేంద్రాలు కరువు

*దమ్మపేట రూరల్ మే 20 ప్రభాతవార్త :*

వేసవి ప్రారంభమైన నాటి నుండి ప్రతి సంవత్సరం చలివేంద్రాలను




వివిధ సేవా సంఘాలు, దాతల సహాయంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చేసేవారు. చలివేంద్రం అనేది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత మంచినీటి కేంద్రం. కొత్త కుండలలో మంచినీటిని నింపడం వలన నీరు చల్లగా ఉంటుంది. వేసవిలో కుండలో నీరు త్రాగడానికి ప్రజలు ఆసక్తి చూపుతారు. ఎండలు ఎక్కువగా ఉన్న కనీసం దమ్మపేట మండల కేంద్రంలో, పంచాయతీ కార్యాలయం, పాత బస్టాండ్, బస్టాండ్, అప్పారావుపేట రోడ్ వంటి ప్రదేశాలలో చలివేంద్రాలు దాతల సహాయంతో కానీ, సేవా సంఘాలు మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. మండలం కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వివిధ పనులు పై విచ్చేస్తుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో చలివేంద్రం వద్ద చల్లటి మంచినీరు తాగి సేదా తీరేవారు. ఈ సంవత్సరం ఉచిత మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఆర్థిక భారమైన తప్పని పరిస్థితుల్లో కూల్ డ్రింక్ షాపుల వైపు ముగ్గు చూపుతున్నారు. ఇంకా వేసవి ముగియ లేదు ఇప్పటికైనా దాతలు ఎవరైనా మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజేష్ కుమార్

*దమ్మపేట రూరల్ మే 20 ప్రభాతవార్త :*




దమ్మపేట ఎస్సైగా బి. రాజేష్ కుమార్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై సాయి కిషోర్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వి.ఆర్ కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు.




# కిష్టారం ఓసిలో పర్యటించిన మల్టీ డిపార్ట్మెంట్ టీం

**సత్తుపల్లి మే 20 ప్రభాత వార్త :**

సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసి నందు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మల్టీ డిపార్ట్మెంట్ టీం పర్యటించి ఉదయం మొదటి షిఫ్ట్ సెకండ్ షిఫ్ట్ ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ, వినియోగదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అందులో భాగంగా సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసామని, అలాగే సింగరేణి సంస్థలో కిష్టారం ఓసి 202526 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన లక్ష ్యం సాధించినందుకు మనం గర్వపడాలని అలాగే మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ






యొక్క స్థితిగతులనుతెలుసుకొనుటకుఎంతగానోఉపయోగపడుతుందని వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుతూ సంస్థను ముందుకు తీసుకువెళ్ళాలని ఈసందర్భంగాతెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈ) ఎన్. యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయంఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్నకార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , కమిటీ సభ్యులు యస్ఓటు జియం బి శ్రీనివాసు , ఎజిఎం (ఎఫ్ ఏ) ఈ బీబత్స , డిజిఎం(ఐఈ) ఎన్ యోహాన్ , ప్రాజెక్టు ఇంజనీర్ జి వేంకటేశ్వర రావు , డిప్యూటీ పి యంజి హరీష్ , ఎస్ ఓ యం బుడగం రామకృష్ణ , అడిషనల్ మేనేజర్ వల్లమల్ల బాబు , రక్షణాధికారి గోపి కిషోర్ , వెల్ఫేర్ ఆఫీసర్ (ఇన్చార్జి) కె శ్రీనివాస్ , ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రెటరీ బాలాజీ , ఏఐటియుసి పిట్ సెక్రెటరీ కిషోర్ కుమార్ , ఇతర అధికారులు, సూపర్వైజర్లు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించండి

**-రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలి**

**వేంసూర్ ఎంపీడీఓ కావ్యకు వినతి పత్రం ఇస్తున్న బికేయంయు నాయకులు**

**వేంసూర్,మే 20,ప్రభాతవార్త :**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు. ఆదినారాయణ, ఉపాధ్యక్షురాలు షేక్. రంజాన్ బి. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించి కూలీలకు రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దుచేసి 200 రోజులు పనులు కల్పించి, రోజుకు 600 రూపాయలకు కూలి ఇవ్వాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు. ఆదినారాయణ డిమాండ్ చేశారు. బికేఎంయు ఆధ్వర్యంలో వేంసూరు మండల కేంద్రం లో బుధవారం రోజు ఉపాధి కూలీల సమస్యలపై పనులు జరుగుతున్న ప్రదేశంలో ఆందోళన నిర్వహించి, ఎంపీడీఓ కవ్య కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దండు. ఆదినారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అందులో భాగంగా ఉపాధి పథకానికి నిధులు తగ్గించి ఉపాధి పనుల్లో ఫోటోలు తీసే పద్ధతి పెట్టి కూలీలు కు సకాలంలో కూలి డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెడుతుందని, ఆయన విమర్శించారు. కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇచ్చే మోడీ ప్రభుత్వం కూలీలకు మాత్రం కూలి డబ్బులు ఇవ్వడానికి చేతులు రావడంలేదని, ఉపాధి కూలీల సమస్యల పరిష్కరించి 200 రోజులు పని కల్పించి 600 కూలి ఇవ్వాలని



ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్. రంజాన్ బీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మహిళలు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారని, పనిచేస్తున్న ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేవని మంచినీళ్లు, ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళా కూలీలకు తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం వేంసూర్ ఎంపీడీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగ, అనసూయమ్మ, ఆదెమ్మ, సైదాబీ, ఆదంబి, జైమూన్, ఎంకమ్మ, మల్లేశ్వరి, ర జిని, సత్యవాణి ఏసమ్మ, మరియమ్మ ఆదాం, ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం ఉపాధి కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో షేక్. రంజాన్ బీ పుట్టినరోజు సందర్భంగా ఎంపీడీఓ కావ్య చేతుల మీదుగా నిమ్మరసం పంపిణీ చేశారు.

# సత్తుపల్లిలో మెడికల్ షాపులు బంద్ విజయవంతం

**తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన అధ్యక్ష, కార్యదర్శులు గాంధీ, మురళీ**

**సత్తుపల్లి మే 20 ప్రభాత వార్త :**

ఆన్లైన్ ఫార్మసీల అక్రమ విక్రయాలు, చైన్ ఫార్మసీల మితిమీరిన డిస్కౌంట్లకు నిరసనగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ (ఏఐఓసిడి), డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా ఎల్ఫేర్ అసోసియేషన్ ( డి సి ఓ ఐ డబ్ల్యూ ఏ) సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ( టిడిసిడిఏ) ఆధ్వర్యంలో సత్తుపల్లిలో బుధవారం మెడికల్ షాపులు బంద్ విజయవంతంగా జరిగింది.





ఈ బంద్ కు సత్తుపల్లి మెడికల్ అసోసియేషన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, గుడిపూడి గాంధీ, కూసం పూడి మురళి, కోశాధికారి వనమా శ్రీనివాసరావు, తదితర అసోసియేషన్ సభ్యులఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ షాపులు అన్ని బంద్ చేయించారు. అనంతరం ఆన్లైన్ చైన్ ఫార్మసీల అనైతిక డిస్కౌంట్ విధానాలపై నియంత్రణ చేయాలని, చిన్న తరహా రిటైల్ వ్యాపారుల మనుగడకు కాపాడేలా ట్రేడ్ మార్జిన్లను రక్షి ంచాలని, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నకిలీ, నాణ్యత లేని మందులు సరఫరాలను అడ్డుకోవాలని, తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కుందూరు లక్ష్మి ్మకి గాంధీ, మురళి, శ్రీనివాసరావులు, ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో దండు రాము, మెడికల్ అసోసియేషన్ సభ్యులు హాజరైన వారిలో ఉన్నారు.

# సత్తుపల్లి నుండి ఖమ్మం 3 స్టాప్స్ డీలక్స్ సర్వీస్ లు

**డిపో మేనేజర్ లక్ష్మీ ్మనారాయణ**

**సత్తుపల్లిమే 20 ప్రభాతవార్త :**



రాష్ట్ర రవాణా సంస్థలో ప్రయాణికుల సౌకర్యార్థం వినూత్న స్థా యిలో సౌకర్యాలుఏర్పాటుచేస్తున్నారు. దీనిలో భాగంగాసత్తుపల్లి నుండి ఖమ్మం ప్రతిరోజు 3 స్టాప్స్ డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ ్మనారాయణ తెలిపారు. బుధవారం నుండి 3 స్టాప్స్ డీలక్స్ సర్వీస్ ప్రయాణికులకుఅందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. సత్తుపల్లి నుండి ఖమ్మం డీలక్స్ బస్సులకు విఎం బంజర, కల్లూరు, వైరా స్టాప్ లను మాత్రమే ఇవ్వడం జరిగినది అని డిపో మేనేజర్ తెలిపారు. దీనివలన సత్తుపల్లి నుండి ఖమ్మం ఖమ్మం నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులకు సమయం ఆదా అవుతుంది అని అన్నారు. త్రీ స్టాప్స్ డీలక్స్ బస్సుల సమయపాలన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సత్తుపల్లి నుండి ఖమ్మం...ప్రతిరోజుఉదయం7.00,7.30,8.00,11.45,మధ్యాహ్నం12.15,13.00,16.30,17.00,17,40 గంటలకు సత్తుపల్లిలో బయలుదేరుతాయి అని తెలిపారు. ఖమ్మం నుండి సత్తుపల్లి...ప్రతిరోజు9.20,9.45,10.15,మధ్యాహ్నం14.15,14.50,15.30,18.40,19.15, 20.00 గంటలకు ఖమ్మం నుండి డీలక్స్బస్సులుబయలుదేరుతాయి అని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సత్తుపల్లి డిపో మేనేజర్ లక్ష్మీ ్మనారాయణకోరుతున్నారు.

# ఐఎన్టియుసితోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

**ఏరియా ఉపాధ్యక్షుడు కోటేశ్వరావు**

**సత్తుపల్లి మే 20 ప్రభాతవార్త :**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్య లు ఐ ఎన్ టి యు సి తోనే సాధ్యం అవుతాయని సత్తుపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావుతెలియజేశారు. సింగరేణి లో చాలా కాలంగా (సిక్కు) అనారోగ్యంతో ఉండి విధులకు హాజరు కానీ కార్మిక సోదరులకు ప్రత్యేక కార్పొరేట్ మెడికల్ బోర్డు (సిఎంబి) ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ కృషి పలితంగా ఈనెల 23వ తేదీనా 32 మందికి కొత్తగూడెం కార్పొరేట్ ఆసుపత్రి లో మెడికల్ బోర్డు ( ప్రత్యేక మెడికల్ బోర్డు) ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది అని సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు బుధవారంఒక ప్రకటన లో తెలిపారు. భవిష్యత్తులో కార్మికులు అందరూ ఐ ఎన్ టి యు సి ని ఆదరించాలని ఆయన కోరారు. జనక్ ప్రసాద్ నేత్రత్వం లో కార్మికుల అన్ని సమస్య లు పరిష్కారం అవుతాయి అని ఈ సందర్భంగా కోటేశ్వరావు తెలియజేయండం జరిగింది.

# కంటివైద్యశిబిరంవిజయవంతం

**సత్తుపల్లి మే 20 ప్రభాత వార్త :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి లోని సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికిశరత్ ఐమాక్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో వైద్య సిబ్బంది విక్రం సింగ్, అనిల్, లెనిన్ హాజరై ఈ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి నేత్ర శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని వైద్య సిబ్బందితెలిపారు. కార్యక్రమంలోసంఘఅధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, ఏయస్. ప్రకాశరావు, బూరుగు దాసు, సాంబశివరెడ్డి, సందరరావు, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# అలంకారప్రాయంగా ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం


**పత్తాలేని అధికారులు, సిబ్బంది**


**నిధులు వృధా, అధికారులు రారు, సిబ్బంది ఉండరు**

*నేలకొండపల్లి మే 20 (ప్రభాతవార్త):*

ఇది నేలకొండపల్లి మండల కేంద్రం నందు ఇటీవల ఏర్పాటు చేసిన రహదారులు భవనాల శాఖ పాలేరు సబ్ డివిజన్ కార్యాలయం. ఈ కార్యాలయంకు సంబంధించిన బోర్డు పై పాలేరు అని ఉంటుంది. కానీ, నేలకొండపల్లి నందు ఈ ప్రభుత్వ కార్యాలయంను ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయానికి తాళాలు కూడా ఉండవు, ఎప్పుడు తలుపులు వేసి గొళ్ళెం పెట్టి ఉంటుంది. పొరపాటున ఎవరైనా తలుపులు తెరిచి చూస్తే ఈ కార్యాలయంలో కుర్చీలు, బల్లలు తప్ప ఏమి కనిపించవు. ఇందులో గోడలకు ఏర్పాటు చేసిన షెల్ఫులు ఉంటాయి. అందులో ఎటువంటి ఫైళ్లు కనిపించవు. అసలు ఈ కార్యాలయంలో కంప్యూటర్ కూడా ఉండదు. ఈ కార్యాలయంలో ఎవరు పని చేస్తున్నారో తెలిపే రికార్డులు, అటెండెన్స్ రిజిష్టర్ లు అసలు కనిపించవు. అధికారులు, సిబ్బంది ఎక్కడికి వెళ్ళారో తెలియజేసే సమాచారం చెప్పేవారు లేరు. మూమెంట్ రికార్డు అసలు కనిపించదు. అధికారులు రారు, సిబ్బంది కనిపించరు. ఎవరు అధికారులో, ఎవరు సిబ్బందో, ఎవరు వస్తున్నారు, ఎప్పుడొస్తున్నారు, ఎక్కడికి పోతున్నారో తెలియదు. ఈ కార్యాలయం గోడకు ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం2005 బోర్డు పై అసమగ్ర సమాచారం తో బోర్డు వెలవెల పోతుంది. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిలువెత్తు సాక్ష ్యం. ఈ భవనం నైజాం ప్రభుత్వం హయాంలో అప్పటి అధికారుల కోసం ఏర్పాటు చేసిన ఖిరహదారి బంగ్లాఖి ఆ తర్వాత కాలక్రమేణ ఈ బంగ్లా ప్రభుత్వ రహదారులు, భవనాల శాఖ వారి పరిధిలో చేరింది. కొన్నేళ్లుగా ఈ భవనాన్ని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంగా మార్చారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలుగా ఈ భవనం అలనా పాలనా లేక శిథిలావస్థకు చేరుకుంది. ఆ తర్వాత సంబంధిత అధికారులకు ఏం ఆలోచన వచ్చిందో తెలియదు కానీ, కూసుమంచిలో అద్దె భవనంలో ఉన్న ఈ కార్యాలయాన్ని నేలకొండపల్లి లోని అతిథి గృహంకు మార్చాలి అనుకున్నారు. అనుకున్నదే తడవుగా ఈ భవనం ఆధునీకరణ చేసేందుకు దాదాపు రూ.10 లక్షలు వెచ్చించినట్లు ప్రచారం జరుగుతుంది. కానీ ఆ మేరకు ఆనవాళ్లు ఈ కార్యాలయంలో ఏమాత్రం కనిపించవు. కార్యాలయం ఆవరణం అంతా చెత్తా, చెదారంతో నిండిపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. నిధులు వృధా, అధికారులు రారు, సిబ్బంది ఉండరు, మరి ఎందుకో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారో సదరు ప్రభుత్వ శాఖ ఉన్నతాధికారులకే తెలియాలి. ఈ విషయమై నేలకొండపల్లి ఆర్అండ్ బి ఏఈ పృథ్వీరాజ్ ను సెల్ ఫోన్ ద్వారా వివరణ కోరగా తాను ఫీల్డ్ లో ఉన్నానని, ఈ కార్యాలయానికి ఇంచార్జ్ డిఈ ఉన్నారని, కార్యాలయానికి సంబంధించిన ఫైళ్ళు అన్ని వారి వద్దనే ఉంటాయని, ఒక జూనియర్ అసిస్టెంట్, సిబ్బంది ఒకరు ఇక్కడ ఉంటారని ఆయన పొంతనలేని సమాధానం చెప్పడం కొసమెరుపు.










## పాలేరు పంచాయతీ కార్యదర్శి సస్పెండ్..

**వార్త వరుస కథనాల ఎఫెక్ట్..**

*కూసుమంచి, మే 20 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామపంచాయతీ కార్యదర్శి హరీష్ ను సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్ తెలిపారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్యదర్శి హరీష్ పై ప్రజాపాలన ప్రగతి నివేదిక గ్రామసభ నిర్వహించడంలో ప్రభుత్వ విధివిధానాలు పాటించలేదని ఆరోపణలు రావడం, ఇంటి మ్యూటేషన్ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు వార్త కథనాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ విచారణకు ఆదేశించారు. విచారణ చేపట్టిన జిల్లా అధికారులు నివేదిక సమర్పించడంతో మే 8వతేదిన హరీష్ ను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ విషయంపై సంబంధిత కార్యదర్శి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు విధులకు దూరంగా ఉంటారని ఆయన తెలిపారు. ప్రస్తుతం భగత్ వీడు గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతిరావు ఇన్ చార్జ్ గా వ్యవహరిస్తారని ఎంపీడీవో వివరించారు.

## నకిలీ విత్తనాల విక్రయంపై ఉక్కుపాదం:

**తిరుమలాయపాలెంలో సీడ్ టాస్క్‌ఫోర్స్ హెచ్చరిక**

**అనుమతి లేని గడ్డి మందుల అమ్మకాలపై ఆరా:**

**డీలర్లకు ఎస్సై సూచనలు**

*తిరుమలాయపాలెం, మే 20 (ప్రభాత వార్త)*

ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలు, ఎరువుల దందాను అరికట్టేందుకు తిరుమలాయపాలెం మండల సీడ్ టాస్క్‌ఫోర్స్ బృందం మంగళవారం రైతు వేదికలో డీలర్లు, రైతులతో కీలక సమావేశం



నిర్వహించింది. మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. రైతులను మోసం చేసి నాసిరకం విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని ఎంఏఓ. స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో గ్రామాల్లో సంచరిస్తూ గుడ్డ సంచుల్లో విత్తనాలు అమ్ముతూ, అడ్వాన్స్‌లు వసూలు చేసే అక్రమ వ్యాపారుల వివరాలను వెంటనే పోలీస్, వ్యవసాయ శాఖకు తెలియజేయాలని డీలర్లకు సూచించారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానితుల సమాచారం అందించాలని కోరారు. ఎస్సై జగదీష్ మాట్లాడుతూ, గడ్డి మందులు కొనుగోలుకు వచ్చిన వారి భూమి పత్రాలు పరిశీలించి, వారు నిజమైన రైతులా కాదా అని నిర్ధారించుకున్న తర్వాతే విక్రయించాలి. వ్యవసాయ అధికారుల అనుమతి ఉన్న మందులను మాత్రమే అమ్మాలి అని డీలర్లకు దిశానిర్దేశం చేశారు. ఎరువుల అక్రమాల నియంత్రణకు కూడా ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి, కొనుగోలు బిల్లును పంట కాలం ముగిసే వరకు భద్రపరుచుకోవాలని అధికారులు సూచించారు. లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి నకిలీ విత్తనాలు కొనుగోలు చేయడం కూడా నేరమే అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రతాపని వీరేశం, మాజీ అధ్యక్షుడు పానుగంటి హనుమాన్ రెడ్డి, పలువురు డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

*కూసుమంచి, మే 20 (ప్రభాతవార్త) :*

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్, షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్యకారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. బుధవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పి. శివ ప్రసాద్, ఖమ్మం జిల్లా మత్స్య శాఖ అధికారి గారు మాట్లాడుతూ.... తెలంగాణ మత్స్యకారులు, మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు, లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు వారు మాట్లాడుతూ..జలాశయాలలో చేపల పెంపకం, యాజమాన్య పద్ధతుల మీద ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని మన తెలంగాణ మత్స్య రైతులు ఆచరణలో పెట్టి మంచి లాభాలని పొందాలని కోరారు అలాగే ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని మీ తోటి సహచరులకు మిత్రులకు కూడా తెలియపరచాలని కోరారు. పి. శాంతన్న, పిహెచ్డి స్కాలర్, ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ..డిడి, పంజరవు చేపల పెంపకంలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. సిగ నాగరాజు యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు గారు మాట్లాడుతూ..చెరువులలో చేపలకు సర్వసాధారణంగా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి, వాటి నివారణ మార్గాల గురించి తెలంగాణ మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. బానోతు దివ్య, యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు వారు మాట్లాడుతూ..నాస్ఫాడ్ రిపోర్ట్ ఫిష్ డిసీజ్ యాప్ విశిష్టతను తెలుపుతూ ఆ యాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. యాప్ ని డౌన్లోడ్ చేపించి చేపల వ్యాధులను ఎలా నివారించాలో క్లుప్తంగా వివరించడం జరిగింది. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్యకారులకు అందించారు.



## ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

*కూసుమంచి, మే 20 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను అభిమానులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో జనాలకు, ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో తమ అభిమాన హీరో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకుని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తాము అభిమానించే నటుడు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతున్ని కోరినట్లు అభిమానులు తెలిపారు. తమ అభిమాన నటుడు రానున్న కాలంలో ఎన్నో సమాజానికి ఉపయోగపడే సందేశం ఇచ్చే సినిమాలు తీయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఐతగాని నవీన్, అడపా శివ(కరాటే శివ), తౌహీద్ హుస్సేన్, సతీష్, ఉదయ్, సాయి, నాగరాజు, రామకృష్ణ, వినయ్, ఫ్యాన్స్ పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, మే 20 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ప్రస్తుత, రాబోయే సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యంతో పాలనను మరింత బలోపేతం చేయడం, జిల్లా అభివృద్ధి ప్రాధాన్యతలు, సమస్యలను గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన థీమాటిక్ వారాల విజయాలను ప్రదర్శనల రూపంలో ప్రజలకు తెలియజేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న యువజన, క్రీడల థీమాటిక్ వీక్ (మే 18 నుంచి 23 వరకు) పై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం, గృహజ్యోతి, సన్నరకం ధాన్యానికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు తదితర పథకాల అమలు వివరాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. అలాగే అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు, పంటల వైవిధ్యీకరణ, సహజ సేంద్రియ వ్యవసాయం వంటి రాబోయే పథకాలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, లబ్ధిదారుల వివరాలు, నిధుల వినియోగ సమాచారం శాఖల వారీగా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల సందేశాలు, జిల్లా సమస్యలపై చర్చ, పరిష్కార సూచనలు, తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణ అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు.



# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

### వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించిన అధికారులు

**కొత్తగూడెం, మే 20 ప్రభాతవార్త**

సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జూన్ 2వ తేదీన నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సెంట్రల్ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై ఇంచార్జ్ జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కే.అజయ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కార్యాలయంలో అధికారులు సమీక్షాసమావేశం నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్), వెల్ఫేర్ !! సిఎస్ఆర్ ఛాంబర్ లో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ!!ఎం, ట్రాన్స్‌పోర్ట్, ఫైనాన్స్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ.. 2వ తేదీ ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో తెలంగాణ ఆవిర్భావ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లును చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ!!ఎం, ట్రాన్స్‌పోర్ట్, ఫైనాన్స్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులను ఆదేశించారు. సింగరేణి పాఠశాలల, కళాశాలల విధ్యార్థులు, సింగరేణీయులు మరియు వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిఎం(ఈ!!ఎం) ట్రాన్స్‌పోర్ట్ ఎం.రామనాథం, ఏజిఎం(పర్సనల్) పిఎం వింగ్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, వై.వి.ఎల్.వరప్రసాద్, ముకుంద సత్యనారాయణ, డిజిఎం (ఈ!!ఎం) వర్క్ షాప్ ఎం.రాజ శేఖర్, డిజిఎం(ఈ!!ఎం) ట్రాన్స్‌పోర్ట్ బి.సీతారాం, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ కే. నాగరాజు, సివిల్ డిపార్ట్మెంట్ ఎస్ఈ పి. రాజేంద్రప్రసాద్, ఎస్ఈ (ఈ!!ఎం) ఏ. నరేశ్ బాబు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యం.డి. జాకీర్ హుస్సేన్, సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ డి. నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ.కే.వరప్రసాదరావు సంబంధిత డిపార్ట్మెంట్‌ల అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### పాల్వంచ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ

**పాల్వంచ, మే 20 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం పాల్వంచ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్ కుమార్,ఎస్సైలు టి.నాగరాజు జీ.విజయ, పాల్గొన్నారు.

# కిష్టారం ఓసిలో పర్యటించిన మల్టీ డిపార్ట్మెంట్ టీం





**సత్తుపల్లి మే 20 ప్రభాతవార్త**

సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసి నందు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మల్టీ డిపార్ట్మెంట్ టీం పర్యటించి ఉదయం మొదటి షిఫ్ట్ సెకండ్ షిఫ్ట్ ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ, వినియోగదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్దికి కృషి చేయాలనే దృక్పదంతో అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అందులో భాగంగా సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసామని, అలాగే సింగరేణి సంస్థలో కిష్టారం ఓసి 202526 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన లక్ష ్యం సాధించినందుకు మనం గర్వపడాలని అలాగే మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుతూ సంస్థను ముందుకు తీసుకువెళ్ళాలని ఈసందర్భంగా తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈ) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయంఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , కమిటీ సభ్యులు యస్ఓ టు జియం బి శ్రీనివాసు, ఎజిఎం (ఎఫ్!!ఏ) ఈ బీబత్స , డిజిఎం(ఐఈ) ఎన్ యోహాన్ , ప్రాజెక్టు ఇంజనీర్ జి వేంకటేశ్వర రావు , డిప్యూటీ పి యం జి హరీష్ , ఎస్ ఓ యం బుడగం రామకృష్ణ , అడిషనల్ మేనేజర్ వల్లమల్ల బాబు , రక్షణాధికారి గోపి కిషోర్ , వెల్ఫేర్ ఆఫీసర్ (ఇన్చార్జి) కె శ్రీనివాస్ , ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రెటరీ బాలాజీ , ఏఐటియుసి పిట్ సెక్రెటరీ కిషోర్ కుమార్ , ఇతర అధికారులు, సూపర్వైజర్లు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

**ఔషధ రంగంపై కార్పొరేట్ శక్తుల ఆధిపత్యాన్ని అడ్డుకుందాం**

**మందుల షాపుల యజమానుల పోరాటానికి మద్దతు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం కార్పొరేషన్, మే 20 ప్రభాతవార్త**

ఫార్మసీ రక్షణ కోసం, ప్రజా ఆరోగ్యం పరిరక్షణ కోసం దేశవ్యాపితంగా చేపట్టిన మెడికల్ షాపుల బందులో భాగంగా కొత్తగూడెం కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గణేష్ టెంపుల్ ఏరియాలో నిరసన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ నిరసన శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సందర్శించి, బంద్‌కు తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్లే నేడు మెడికల్ షాపుల యజమానులు రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల స్థానిక వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినడమే కాకుండా, నకిలీ మందుల సరఫరా పెరిగి ప్రజారోగ్యం తీవ్ర ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా ఉన్న చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఫార్మసీ రంగాన్ని, చిన్న వ్యాపారులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా సాగుతున్న ఈ పోరాటం ఎంతో న్యాయమైనదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి మెడికల్ అసోసియేషన్ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు.